సంచలన వార్తా పత్రిక

లీడర్

SANCHALANA VAARTHA PATRIKA LEADER

బుధవారం • 2 జనవరి 2019 । సంపుటి : 21 సంచిక : 158 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00

Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

Read / Share / Follow

www.leaderepaper.com
www.facebook.com/leaderramanamurthy/
www.twitter.com/leaderramanamurthy/

న్యూ ఇయర్ రోజే అమెరికాకి షాక్ !



పోంగ్యాంగ్: నూతన సంవత్సరంలోకి అడుగు పెడుతూనే ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ అగ్రరాజ్యం అమెరికాకు షాక్ ఇచ్చారు. అణుని రాయుధీకరణపై అమెరికా తమకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా ఆంక్షలు కొనసాగిస్తే.. ఉత్తర కొరియా మరో "కొత్త మార్గాన్ని" అనుసరించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో కూర్చుని మాట్లాడేందుకు నేను ఎప్పుడైనా సిద్ధమే. అంతర్జాతీయ సమాజం స్వాగతించేలా నిర్ణయం తీసుకునేందుకు కూడా సిద్ధం. అయితే అమెరికా తన మాట నిలబెట్టుకోకపోయినా, మా సహనాన్ని తక్కువగా అంచనావేసినా, ఏకపక్షంగా ఒత్తిడి చేయడం, ఆంక్షలు కొనసాగించడం చేసినా చూస్తూ ఊరుకోం. మాకు వేరే దారి లేకపోయినా మిగతా 2లో

అత్యున్నత న్యాయం అసంపూర్ణం

అరకొర వసతులతో కొలువు



(ప్రత్యేక ప్రతినిధి)

ఏ కేసులు లేని లాయర్‌ను చెట్టు కింద ప్లీడర్ అంటారు, మరి, ఆ చెట్టు నీడ కూడా చోటు లేని న్యాయాలయం ఇపుడు నవ్యాంధ్రలో కొలువు తీరిన తీరు కూడా అచ్చం అలాగే ఉంది. ఎటువంటి సదుపా యాలు అక్కడ లేవు, పనిలేని ప్లీడర్లకు కనీసం చెట్టు కూడా లేదిక్కడ. రాష్ట్రంలోనే అత్యున్నతమైన న్యాయస్థానాన్ని తొలిసారిగా రాష్ట్రానికి తీసుకువస్తున్న సందర్భంలో పూర్తి స్థాయి భవన సదుపాయాలను కూడా ఏపీ సర్కార్ కల్పించలేకపోయింది. అన్నీ తాత్కాలిక భవనాల తోనే కాలక్షే పం చేస్తున్న ప్రభుత్వం హైకోర్టుకు కూడా తాత్కాలిక భవనాలనే చూపించింది. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయాన్నే కొన్నాళ్ల పాటు హైకోర్టు నడిపిం చేందుకు ఉపయోగిం చుకోవాలని సూచించింది. దాంతో, అరకొర సదుపాయాలతోనే బుధవారం నుంచి హైకోర్టు పనులు ప్రారంభం కానున్నాయి. నిజానికి ఏపీలో హైకోర్టు ను సర్వాంగ సుందరంగా తీర్చిది ద్దుతామని, ప్రపంచానికే తలమానికంగా భాసిల్లే విధంగా పెద్ద భవనాలను కడతారని పలు రకాల డిజైన్లతో ఊదర గొడుతూ వచ్చిన రాష్ట్ర ప్రభు త్వం నాలుగున్నరేళ్ల కాలంలో చేసింది ఏమీ లేదు, చివరికి సుప్రీంకోర్టు ఏపీకి హైకోర్టును తరలించాలని ఆదే శిస్తూ నలభై రోజుల క్రితమే తీర్పు వెలు వరించినా కూడా పాలకులతో చలనం లేదు. ఇక, కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసిన తరువాత మాత్రమే ప్రభుత్వ పెద్దలతో వేడి పుట్టింది. అప్పటికే పుణ్య కాలం అంతా పూర్తయిపోయింది. ఇక, చివరి ప్రయత్నంగా హైకోర్టు న్యాయవాదుల తరపున బార్ అసోసియేషన్ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసినా దాన్ని జనవరి 2కు వాయిదా వేయడంతో పెట్టేబేడా సర్దుకుని యావత్తు ఏపీ హైకోర్టు సిబ్బంది ఏపీకి తరలిరాక తప్పింది కాదు, ఇక, బుధవారం నుంచి హైకోర్టు కార్యకలాపాలు ఏపీలో మిగతా 2లో

- ఉన్నత న్యాయాలయానికే చోటు కరవు
- ఏపీ పాలకుల తీరుతో తీరని కష్టాలు

కొత్త సీజేగా ప్రవీణ్‌కుమార్ ప్రమాణం



విజయవాడ : ఆంధ్రప్రదేశ్ నూతన హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ చాగరి ప్రవీణ్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడలోని ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంలో మంగళ వారం ఉదయం 10.30 గంటలకు జస్టిస్ ప్రవీణ్‌కుమార్‌తోపాటు మరో 13 మంది న్యాయమూర్తులతో గవర్నర్ ఇ.ఎస్.ఎల్. నరసిం హన్ ప్రమాణ స్వీకారం చేయించారు. సీఎం చంద్రబాబు నాయుడు, సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకట రమణ మంగళవారం హైకోర్టు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. జస్టిస్ ప్రవీణ్ కుమార్‌తోపాటు ప్రమాణ స్వీకారం చేసిన మిగతా న్యాయ మూర్తులలో జస్టిస్ వెంకట నారాయణ భట్టి, జస్టిస్ వెంకట శేష సాయి, జస్టిస్ సీతారామ మూర్తి, జస్టిస్ దుర్గా ప్రసాద రావు, జస్టిస్ సునీల్ చౌదరి, జస్టిస్ సత్యనారాయణ మూర్తి, జస్టిస్ శ్యాం ప్రసాద్, జస్టిస్ ఉమాదేవి, జస్టిస్ బాలయోగి, జస్టిస్ రజని, జస్టిస్ వెం కట సుబ్రమణ్య సోమయాజులు, జస్టిస్ విజయ లక్ష్మి, జస్టిస్ గంగారావు ఉన్నారు.

అధికారులు మళ్లీ దొరకరు

పడకేసిన పాలన - నేటి నుంచి జన్మభూమి

(ప్రత్యేక ప్రతినిధి)

చంద్రబాబు ప్రభుత్వం మరోమారు జన్మభూమి కార్యక్రమానికి ఆర్భాటంగా తెర లేపింది. బుధవారం నుంచి పది రోజుల పాటు జన్మభూమి పేరిట రాజకీయ జాతర జరగనుంది. ఏపీవ్యాప్తంగా ఉన్న పదమూడు జిల్లాలలో ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటనలు, రాజకీయ ఉపన్యాసాలతో కొత్త ఏడాది తొలి పది రోజులు గడచిపోనుంది. దాంతో, అతి విలువైన కాలమంతా కరిగిపోనుంది. పేరుకు ప్రజా సమస్యలు తీర్చేందుకు వేదిక జన్మభూమి అని చెబుతున్నా నిజానికి ఇది పూర్తిగా పార్టీ కార్యక్రమంగానే నిర్వహిస్తూవస్తున్నారు. గ్రామాలలో సర్పంచ్ కంటే కూడా శక్తివంతమైన హోదాలో జన్మభూమి కమిటీ సభ్యులు ఉన్నారన్నది తెలిసిందే. పింఛను, రేషన్ కార్డు, ఇలా ఎటువంటి సంక్షేమ కార్యక్రమం అందాలన్నా ఈ కమిటీలనే ఆశ్రయించాల్సిన స్థితిలో పాలన సాగుతోంది. ఇపుడు మరోమారు అధికారికంగా జన్మభూమి సభల పేరుతో హడావుడి చేసి ఎన్నికల వేళ అస్మదీయులకు తాయిలాలను సమకూర్చేందుకు ఈ వేదికను ఉపయోగించుకుంటారన్న మిగతా 2లో

లంబసింగిలో సున్నా డిగ్రీలు

చంపేస్తున్న చలి పులి



విశాఖపట్నం, న్యూస్ లీడర్, : విశాఖ ఏజెన్సీలో గత కొద్ది రోజులుగా ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. పాడేరు మొత్తాన్ని మంచు కమ్మేస్తోంది. దగ్గరలోని వ్యక్తులు కూడా కనిపించని స్థాయిలో మంచు అలముకుంటోంది. గడచిన 24 గంటల్లో లంబసింగిలో సున్నా డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. చింతపల్లిలో 1.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత రికార్డయ్యింది. చింతపల్లిలో గత పదేళ్లలో ఇదే అత్యల్ప ఉష్ణోగ్రతలు కావడం గమనార్హం. మినుములూరులో 3 డిగ్రీలు, పాడేరులో 4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. 2010 సంవత్సరంలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదుకాగా, ఇప్పుడు మళ్లీ చలి పులి పంచా విసిరింది. వణికిస్తున్న చలిలో ఏజెన్సీ ప్రాంతాల్లోని పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. విపరీతమైన పొగమంచు కారణంగా సూర్యుడు ఉదయం 11 గంటల తర్వాతే కనిపిస్తున్నాడు. జి మాడుగుల, హుకుంపేట్ లోయల్లో మంచు జల్లులు మిగతా 2లో



మోడీ న్యూ ఇయిర్ గిఫ్ట్

జీఎస్‌టీపై 7 రాయితీలు

జగమేమాయ!



బుద్ధి మారని పాక్



రాజౌరి: బోర్డర్ యాక్షన్ టీమ్ (బ్యాట్) పేరుతో ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న పాక్ రేంజర్లను భారత్ చావుదెబ్బ తీసినప్పటికీ దాయాది దేశం బుద్ధి మారలేదు. కొత్త సంవత్సరం తొలిరోజే మంగళవారం ఉదయం మరోసారి పాక్ సైన్యం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. జమ్మూ కశ్మీర్‌లోని పూంచ్ సరిహద్దు వద్ద పాక్ రేంజర్లు కాల్పులకు తెగబడినట్టు ఆర్మీ అధికారులు వెల్లడించారు. ప్రత్యేకించి నియంత్రణ రేఖ (ఎల్వోసీ) సమీపంలోని సైనిక పోస్టులపైనే పాక్ రేంజర్లు గురిపెట్టారనీ.. భారత్ కూడా అంతే స్థాయిలో తిప్పికొట్టిందని తెలిపారు. అయితే కాల్పుల కారణంగా జరిగిన నష్టంపై ఇంకా ఎలాంటి సమాచారం లేదు. పూంచ్ జిల్లా కర్మారా ప్రాంతంలో కాల్పులకు దిగిన కొద్ది మిగతా 2లో

జోరుగా...హుషారుగా

న్యూ ఇయర్‌కి గ్రాండ్ వెల్‌కమ్



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: నూతన సంవత్సర వేడుకలతో మంగళవారం నగరమంతా సందడిగామారింది. అధికార, రాజకీయ ప్రముఖుల ఇళ్ళముందు అభిమానులు, ప్రజానీకం బారులుతీరారు. వివిధ కార్యాలయాల్లో ఉన్నతాధికారులకు సిబ్బంది శుభాకాంక్షలు తెలుపుతూ, పూల బొకేలు అందజేస్తూ రోజంతా చాలా ఉత్సాహంగా గడిపారు. మంత్రివంᅳ్యలు గంటా శ్రీనివాసరావు ఇంటిముందు వాహనాలు బారులు తీరాయి. శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన నేతలు, కార్యకర్తలు, పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులు, అధికారులు, శ్రేయోభిలాషులతో వీఐపీల నివాసాలు కళకళలాడాయి. చాలాకాలంగా పరిచయాలు వున్నప్పటికీ కలుసుకునే వీలులేని చాలామంది కలుసుకుని విషెస్ తెలుపుకోవడానికి వేదికైంది. కొత్త ఏడాది ఎన్నికలను తెచ్చేది కూడా కావడంతో రాజకీయ పార్టీల కార్యాలయాలలో కూడా సందడి బాగా కనిపించింది. ఎక్కడ చూసినా ఉత్సాహంతో నాయకులు, కార్యకర్తలు కనిపించారు. ఇక, ప్రభుత్వ కార్యాలయాలలో సైతం నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు బాగా జరిగాయి. కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కి జిల్లాలో వున్న పరిపాలనావిభాగాల అదిపతులంతా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ సృజన, జేసీ2 సిరి, డిఆర్వో చంద్రశేఖరరెడ్డి, ఆర్డీవో భరత్, డీఆర్‌డిఏ పీడీ సత్యసాయిశ్రీనివాస్, రామశాస్త్రి, బీసీ కార్పొరేషన్ ఈడిగీతాదేవీ, డిఎంహెచ్‌ఓ తిరుపతి రావు, కలెక్టర్ కార్యాలయంలో వున్న అన్ని సెక్షన్ల పర్యవైక్షనాధికారులు, పూర్తిస్థాయి ఉద్యోగులు, సిబ్బంది అంతా హాజరై శుభాకాం క్షలు తెలిపారు. అదే విధంగా, కింగ్‌జార్జ్ ఆసుపత్రిలో పర్యవేక్షణాధికారి అర్జునకు మిగతా 2లో

నేను సైతం అంటున్న ప్రకాశ్‌రాజ్



హైదరాబాద్: ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ నూతన సంవత్సరం రోజున కీలక ప్రకటన చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. "అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. మీఅందరి మద్ధతుతో రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేస్తున్న. ఎక్కడి నుంచి అనేది త్వరలోనే ప్రకటిస్తా. వచ్చేది ప్రజా ప్రభుత్వమే" అంటూ ప్రకా శ్‌రాజ్ మంగళవారం ట్వీట్ చేశాడు. ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు ఎక్కు పెడుతూ ఆయన తరచుగా వార్తల్లో నిలు స్తున్న విషయం తెలిసిందే. రజనీకాంత్, కమల్‌హాసన్ తరువాత రాజకీయ ప్రకటన చేసిన నటుడిగా ప్రకాశ్‌రాజ్ నిలిచారు. ఇటీవల తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా సీఎం కేసీఆర్‌తో కలిసి పలు అంశాలపై చర్చించిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల వేళ ప్రకాశ్‌రాజ్ ప్రకటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

రైల్వే బోర్డు చైర్మన్‌గా వినోద్ బాధ్యతల స్వీకరణ

హైదరాబాద్ : రైల్వే బోర్డు చైర్మన్‌గా వినోద్ కుమార్ యాదవ్ బాధ్యతలు స్వీకరించారు. సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో వినోద్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ.. రైల్వే ప్రయాణికుల భద్రత, రైల్వే అభివృద్ధిపై దృష్టి సారిస్తానని చెప్పారు. బుల్లెట్ రైళ్లను పెంచడానికి కృషి చేస్తానని తెలిపారు. నిన్నటి వరకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ గా వినోద్ కుమార్ యాదవ్ బాధ్యతలు నిర్వర్తించారు. దక్షిణ మధ్య రైల్వే జీఎంను రైల్వే బోర్డు చైర్మన్ గా నియమించడం ఇదే ప్రథమం. యాదవ్ 1980వ బ్యాచ్ కు చెందిన ఇండియన్ రైల్వే సర్వీస్ అధికారి. రైల్వే బోర్డు చైర్మన్ గా ఉన్న అశ్వినీ లోహాని సోమవారం పదవీ విరమణ చేశారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తొలి ప్రధాన న్యాయ మూర్తిగా జస్టిస్ టీబీఎన్ రాధాకృష్ణన్ మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాన న్యాయమూర్తి రాధాకృష్ణన్ చేత గవర్నర్ నరసింహన్ ప్రమాణ స్వీకారం చేయించారు. రాజ్ భవన్ లో జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, పలువురు రాజకీయ ప్రముఖులు, న్యాయవాదులు, హైకోర్టు సిబ్బంది హాజరయ్యారు. ప్రమాణస్వీకారం అనంతరం రాధాకృష్ణన్ కు సీఎం కేసీఆర్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

న్యూ ఇయర్ రోజే అమెరికాకి షాక్ !

(మొదటి పేజీ తరువాయి)

కొత్త దారి కనిపెడతాం..” అంటూ కుండబద్దలు కొట్టారు. అణు నిరాయుధీకరణకు తమ దేశం కట్టబడి ఉందనీ.. అదే సమయంలో అమెరికా తగిన రీతిలో స్పందిస్తేనే అమెరికా-ఉత్తర కొరియా సంబంధాలు బలపడతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ ఏడాది జూన్‌లో కిమ్-ట్రంప్ సింగపూర్ సమావేశంతో ఉత్తరకొరియా- అమెరికా సంబంధాలు సరికొత్త శిఖరాలను చేరుకున్నప్పటికీ.. గత కొద్ది నెలలుగా మళ్లీ ప్రతిష్టంభన నెలకొంది. తాము అణునిరాయుధీకరణ చేపట్టినప్పటికీ అమెరికా తగిన రీతిలో స్పందించడం లేదంటూ ఉత్తర కొరియా ఆరోపిస్తుండగా... ఆంక్షలు ఎత్తివేయాలంటే అణ్వాయుధాలను పూర్తిగా వదిలిపెట్టాల్సిందేనని అమెరికా పట్టుపడుతోంది. దీనికి తోడు ఆంక్షలను కొనసాగించాలని ఇటీవల అమెరికా, ఐక్యరాజ్యసమితి నిర్ణయించడంతో ఇరుదేశాల మధ్య చర్చలు నిలిచిపోయాయి.

అసంపూర్ణం

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభమ వుతాయని చెబుతున్నా దానికి తగిన వాతావరణం మాత్రం అందిం చడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమ ర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం నుంచి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కార్యకలాపాలు మొదలవుతాయి. ఇందుకోసం విజయవాడలోని సివిల్ కోర్టుల పక్కనున్న సీఎం క్యాంపు కార్యాలయంలో కోర్టులను ఏర్పాటు చేశారు. దీంతో తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు అధ్యాయం ముగిసిపోయింది. ఇకపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అమరావతి కేంద్రంగా పనిచేయనుంది. ఈ నేపథ్యంలో హైకోర్టు కార్యకలాపాలకు, జడ్జీలు, అధికారుల వసతికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇక హైకోర్టు కార్యాలయం కోసం ఎం.జి.రోడ్డులోని ఏ.పి.ఏ.టి. భవనంలో 10,000 చదరపు అడుగులు కేటాయిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనీల్ చంద్ర పునేఠా ఉత్తర్వులు జారీ చేశారు. అందులో ఫర్నిచర్ ఏర్పాటు చేయమని సీఆర్‌డీఏను, హైకోర్టు కార్యకలాపాల అవసరాలకు కంప్యూటర్లను సమకూర్చాలని ఐటీ శాఖను ఆదేశించారు.

ఇవన్నీ తాత్కాలిక సర్దుబాటుగా ఏర్పాటుచేసినా పూర్తి స్థాయిలో హైకోర్టు భవనాలు తయారయ్యేంతవరకూ అత్యున్నత న్యాయాలయానికి ఇబ్బందులు తప్పవని అంటున్నారు. దీంతో, వేలాదిగా వచ్చే న్యాయవాదులు, వారితో పాటే రానున్న కక్షిదారులకు ఏపీలో కొత్తగా కొలువు తీరిన హైకోర్టు ఎంతవరకూ అవసరాలను తీర్చగలదన్నది ఇపుడు శేషప్రశ్నగా మిగిలింది. మొత్తానికి చెట్టు కింద ప్లీడర్ సామెతను మార్చుకుని చదువుకునేలా ఏపీ పాలకులు తీరుతో హైకోర్టు వ్యవహారం తయారైందని అంటున్నారు.

బెంగాల్ సఫారీ పార్క్ నుంచి తప్పించుకున్న చిరుత

కోల్‌కతా : సిలిగురిలోని బెంగాల్ సఫారీ పార్క్ నుంచి ఓ చిరుతపులి తప్పించుకుంది. దీంతో భద్రతా కారణాల దృష్ట్యా అధికారులు పార్కును మూసివేశారు. ఎన్ క్లోజర్ నుంచి తప్పించుకున్న చిరుతను గుర్తించేందుకు అటవీశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. పార్కు ఎదుట భారీ సంఖ్యలో ప్రజలు గుమిగూడారు. పార్క్ మూసి ఉండడంతో ప్రజలు తీవ్ర నిరుత్సాహానికి లోనయ్యారు.

కల్వర్టు కిందకు దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

మహబూబ్ నగర్ : జిల్లాలోని నారాయణపేట మండలం సింగారం ఎక్స్ రోడ్డు వద్ద ప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న బైక్ ను తప్పించబోయి.. ఆర్టీసీ బస్సు కల్వర్టు కిందకు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదు. దీంతో ఆర్టీసీ అధికారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి గురైన బస్సు నారాయణపేట డిపోకు చెందినది.

640 కోట్ల కిలోమీటర్ల దూరంలో.. మనిషి చూడని ఖగోళ రాశి ఇది!

హూస్టన్: అమెరికా స్పేస్ ఏజెన్సీ నాసాకు చెందిన స్పేస్‌క్రాఫ్ట్ న్యూ హారిజాన్స్ ఇప్పటివరకు మనిషి చూడని ఓ ఖగోళ రాశికి దగ్గరగా వెళ్లింది. ఆ ఖగోళ రాశి పేరు అల్టిమా టూలీ. కొత్త ఏడాది ప్రారంభం రోజునే తమ స్పేస్‌క్రాఫ్ట్ సాధించిన ఈ ఘనతను నాసా బయటి ప్రపంచానికి వెల్లడించింది. భూమికి ఏకంగా 640 కోట్ల కిలోమీటర్లు.. సౌర కుటుం బంలో చివరిది, ఒకప్పుడు గ్రహం హోదా కలిగిన ప్లూటోకు 160 కోట్ల కిలోమీటర్ల దూరంలో.. క్యూపర్ బెల్ట్‌లో ఈ అద్భుతమైన ఖగోళ రాశి కనిపించింది. మేరీలాండ్‌లోని జాన్స్ హాప్‌కిన్స్ ఐప్లెడ్ ఫిజిక్స్ లేబొరేటరీ కాలమానం ప్రకారం 12:33 గంటలకు న్యూ హారిజాన్స్ ఈ ఖగోళ రాశి పక్కగా వెళ్లింది. ఇప్పటివరకు మనిషి పంపిన స్పేస్‌క్రాఫ్ట్‌లలో ప్లూటో వరకు వెళ్లడమే గొప్ప అనుకుంటే.. ఇప్పుడు దానికి కూడా ఎంతో దూరంలో క్యూపర్ బెల్ట్‌లో ఉన్న ఖగోళ రాశి కనిపించడం నాసా సాధించిన గొప్ప ఘనతగా చెబుతున్నారు.

బుద్ధి మారని పాక్

(మొదటి పేజీ తరువాయి)

రోజులకే మళ్లీ పాక్ రేంజర్లు ఈ తరహా కవ్వింపులకు పాల్పడడం గమనార్హం. డిసెంబర్ 23 రాత్రి కొన్ని గంటలపాటు ఇరు సైన్యాల మధ్య హోరాహోరీ కాల్పులు చోటుచేసుకున్నాయి. డిసెంబర్ 21న కుప్వారా జిల్లాలోని కెరన్ సెక్టార్‌లో పాక్ సైనిక మూకలు ఇద్దరు సైనికులను బలితీసుకున్నాయి. కాగా ఆదివారం ‘బ్యాట్’ ముసుగులో చొరబాట్లకు ప్రయత్నించిన ఇద్దరు పాకిస్తాన్ సైనికులను భద్రతా దళాలు మట్టుబెట్టిన సంగతి తెలిసిందే. దట్టమైన అడవులు, అనుకూల వాతావరణ పరిస్థితులను ఆసరాగా చేసుకుని పాక్ సైన్యం చొరబాట్లకు ప్రోత్సహిస్తోంది.

నూతన సంవత్సర వేడుకలు



ఎన్ ఏ డి, న్యూస్ లీడర్ : వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విశాఖ పార్లమెంట్ సమన్వయకర్త ఎం వివి సత్యనారాయణ కు విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కె కె రాజు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు మంగళవారం లాసన్స్ బే కాలనీ అయన నివాసం వద్దకు వెళ్లి తెలిపారు .ఈ మేరకు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు .2019 లో ప్రజలందరూ సుఖ సంతోషాలు ఉండాలని ఆకాంక్షించారు .అదే విధంగా వై ఎస్ ఆర్ సీపీ నగర అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు .ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారిలో వైఎస్ఆర్సిపి నగర యోజన విభాగం అధ్యక్షుడు నంబళ్ల ఈశ్వరరావు,రాయుడు శ్రీను, చల్లా శివాజీ ,మరియు పార్టీ శ్రేణులు మహిళలు అధిక సంఖ్యలో ఉన్నారు .

జోరుగా...హుషారుగా

(మొదటి పేజీ తరువాయి)

వివిధ విభాగాలకు చెందిన హెచ్‌ఓడీలు, వైద్యులు, ఇతర సిబ్బంది వచ్చి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పరిషత్ ప్రాంగణంలో చైర్‌పర్సన్ లాలం భవానీకి అధికారులంతా శుభాకాంక్షలు తెలిపారు. సిఈవో జయప్రకాష్‌నారాయణ, పంచాయితీరాజ్ ఇంజనీర్లు, అధికారులు, కార్యకర్తలు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపిన వారిలో వున్నారు. మొత్తానికి విశాఖ మహానగర జనమంతా 2019 తొలి రోజును ఉత్సాహపూరితమైన వాతావరణంలో జరుపుకుని గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పారు.

లంబసింగిలో సున్నా డిగ్రీలు

(మొదటి పేజీ తరువాయి)

కురుస్తున్నాయి. జి మాడగులలో పార్కింగ్‌లో ఉంచిన కార్లు తదితర వాహనాలపై మంచు గడ్డలు కడుతున్నాయి. ఇదిలా ఉండగా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో చలి తీవ్రత పెరుగుతోంది. మిట్ట మధ్యాహ్నం కూడా చలిగాలల ప్రభావంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తీవ్రమైన చలి గాలులకు ప్రజలు గజగజలాడుతున్నారు. ఉదయం పొద్దెక్కినా చలి తీవ్రత తగ్గడం లేదు. పొగమంచు వీడడం లేదు. ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావాలంటేనే గజగజ వణికిపోతున్నారు. ఉదయం పూట పనులకు వెళ్లే కూలీలు, విధులకు వెళ్లే ఉద్యోగులు, స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు తీవ్ర చలితో సతమతమవుతున్నారు. రెండు రాష్ట్రాల్లోని వివిధ జిల్లాల్లో సాధారణం కంటే 4, 5 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. పొగమంచు కారణంగా రోడ్లు కనిపించక వాహనదారులు ఇక్కట్లకు గురవుతున్నారు. దీంతో మరో ఐదు రోజుల వరకూ తెలంగాణ రాష్ట్రంలో వాతావరణ శాఖ అధికారులు రెడ్ అలర్ట్‌ను ప్రకటించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరో రెండు రోజుల పాటు అతి శీతల వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ డైరక్టర్ వైకే రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో చలి గాలుల కారణంగా రాత్రి ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 5 డిగ్రీలకు ఉష్ణోగ్రత పడిపోయింది. భద్రాచలంలో 13 డిగ్రీలు, హకీంపేట్‌లో 11 డిగ్రీలు, హన్మకొండ, హైదరాబాద్‌ల్లో 9 డిగ్రీలు, ఖమ్మంలో 13 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 14 డిగ్రీలు, మెదక్‌లో 6 డిగ్రీలు, నిజామాబాద్‌లో 10 డిగ్రీలు, రామగుండంలో 9 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.

అధికారులు మళ్లీ దొరకరు

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జన్మభూమి కార్యక్రమాలకు హాజరవుతారు. దాంతో, బుధవారం నుంచి అధికారులు, ఇతర సిబ్బంది ప్రభుత్వ కార్యాలయాలలో కనిపించరు, వివిధ సమస్యలపై అర్జీలు పెట్టుకున్న ప్రజానీకానికి అధికారుల దర్శనం దొరకదన్నమాట. ఆ మాటకు వస్తే ఏపీలో చాలాకాలంగా అధికారులు యమ బిజీ అయిపోయారు. వారిని అలా ఘనత వహించిన పాలకులే తయారుచేశారు. నిత్యం సమీక్షల పేరుతో గంటల తరబడి అధికారుల సమయమంతా మింగేస్తూ అమరావతి నుంచి చేస్తున్న హడావుడితో ప్రభుత్వ పాలన అన్నది జనం మరచిపోతున్నారు. జీవీఎంసీ ఆఫీసుకు వెళ్తే అక్కడ రివ్యూలు, కలెక్టరేట్‌కు పోతే అక్కడా అదే తంతు, మరో వైపు ఏకంగా ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లు పెట్టి మరీ వివిధ శాఖల అధికారులను పొద్దు పోయేవరకూ లాక్ చేసేస్తున్న పరిస్థితి ఉంది. దీంతో, నిజంగా పాలన పడకేసే చాలాకాలమవుతోంది. ఓ వైపు టెలికాన్ఫరెన్స్‌లు, వీడియో కాన్ఫరెన్స్‌లు వెంటాడుతున్నా, ఇక ముఖ్యమంత్రి పర్యటనలతో అధికారులు బిజీగా మారిపోతున్నారు. ధర్మ పోరాట దీక్షలు, ఏరువాకలు, విశాఖ ఉత్సవాలు, ఇలా పేరు ఏదైనా అధికారులను అన్నింటిలోనూ బంధీ చేస్తూ ప్రజలకు పాలన లేకుండా చేస్తున్న ఘనత అచ్చంగా ప్రభుత్వ పెద్దలదే. ఈ పరిస్థితులలో సామాన్యుడు ప్రభుత్వ కార్యాలయానికి వెళ్తే ఏ అధికారి కూడా దొరకరన్న సమాధానమే వస్తోంది. చిన్న సమస్యలకు కూడా కనీసం అధికారుల ఆఫీసుల చుట్టూ తిరగాల్సివస్తోంది. ఇక, జన్మభూమి కమిటీల పేరుతో ప్రభుత్వ శాఖల అధికారులనే కాదు, ఉపాధ్యాయులను కూడా ఈసారి పెద్దఎత్తున ప్రభుత్వం వాడుకుంటోంది. ఓ వైపు వార్షిక పరీక్షలకు విద్యార్థులను తయారుచేయాల్సిన బిజీ ఉపాధ్యాయులు ఉంటే వారిని జన్మభూమి కోసం వినియోగించుకోవాలనుకోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇక, జన్మభూమిలో ఎవరినీ వదలకూడదన్నట్లుగా పాఠశాలల విద్యార్థులను సైతం భాగస్వాములను చేస్తున్నారు. దాంతో, ఈసారి సంక్రాంతి సెలవులు కూడా రద్దు అయ్యేలా కనిపిస్తోంది. అన్నింటి కంటే జన్మభూమి నిర్వహణే ముఖ్యమనుకుంటున్న ప్రభుత్వం సంక్రాంతి పండుగ దగ్గరపడినా సెలవులు లేకుండా చేయాలనుకుంటోంది. మొత్తం మీద చూసుకుంటే జన్మభూమి పుణ్యమాని కొత్త ఏడాది ఆఫీసుల్లో ఎవరూ కనిపించకుండాపోతే కచ్చితంగా వాస్తవం. మరి దీనికి అనుగుణంగానే ప్రజలు సిద్ధపడి ఉంటే కార్యాలయాల చుట్టూ తిరిగే తలనొప్పులు తప్పుతాయి.

File No.REV-ULCOSLM(NOC)/380/2018-SA3(ULC3)-VSKPCO
ఎస్.ఎల్. నెం. 475-480 /2018/సీ.స.
తేది : 26-12-2018
జిల్లా కలెక్టర్‌వారి కార్యాలయము
విశాఖపట్నం

పత్రికా ప్రకటన

విశాఖపట్నం నగర కాపురస్తులు శ్రీసయ్యద్ అహ్మద్ బాష తండ్రి హసన్ సాహెబ్ గారు ఈ క్రింది పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

గ్రామము పేరు	సర్వే నంబరు	విస్తీర్ణము
అల్లిపురం వార్డ్	688/A1	923.9 చ.మీటర్లు

పైన తెలిపిన భూమికి “నిరభ్యంతర ధృవీకరణ పత్రము” (NOC) మంజూరు చేయుటకు ఎవరికయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ జాయింట్ కలెక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలెక్టర్ కార్యాలయం, విశాఖపట్నం వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

G. SRIJANA
జిల్లా జాయింట్ కలెక్టర్
మరియు కాంపిటెంట్ అథారిటీ
అర్బన్ ల్యాండ్ సీలింగ్, విశాఖపట్నం

సంచలన వార్తా పత్రిక
లీడర్ విశాఖపట్నం సిటీ
విశాఖపట్నం | బుధవారం 2-1-2019


గిరిజనులకు రగ్గులు, దుప్పట్లు వెంటనే పంపిణీ చేయాలి : సీఎల్‌సీ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖ ఏజెన్సీలో ఎన్నడులేనంతగా చలితీవ్రత ఎక్కువగా ఉంది. చింతపల్లి మండలం లంబ సింగిలో ఏకంగా '0' జీరో డిగ్రీకి ఉష్ణోగ్రతలు పడిపోయాయని పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు టి శ్రీరామమూర్తి తెలిపారు. గిరిజ నులు అనారోగ్యం చలి తీవ్రతకు ఇబ్బంది పడుతున్నారన్నారు. నగరంలో చలి తీవ్రత ఉందన్నారు. ఉష్ణోగ్రత 12.2 డిగ్రీలకు పడిపోయిందన్నా రు. బిచ్చగాళ్లు, అనాథలకు, గిరిజనులకు యుద్ధ ప్రాతిపదికన రగ్గులు, దుప్పట్లు ఆహారం సరఫరా చేయవలసిందిగా కోరారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు.

న్యూ ఇయర్ వేడుకలు అదరహో

హోరెత్తించిన విశాఖ కుర్రకారు
బీచ్‌రోడ్డులో ఇసుకేస్తే రాలనంత జనం
వాడవాడలా ప్రముఖులచే కేక్ కటింగ్‌లు
కిక్కిరిసిన దేవాలయాలు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ మహావిశాఖనగరంలో న్యూ ఇయర్ సంబరాలు అంబరాన్ని తాకాయి. చిన్నపిల్లాడి నుంచి వృద్ధులు వరకు ఎక్కడ చూసిన ఒకటే సంబరం. 2018 సంవత్సరానికి వీడ్కోలు పలికి, 2019 నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ముందు రోజు(సోమవారం)రాత్రంతా మెలుకువతోనే వున్నారు.ఇంటి ముందు చూడముచ్చటగా వివిధ రంగులతో "విష్‌యూ హ్యేపీ న్యూ ఇయర్"అంటూ అందమైన ముగ్గులను వేశారు. ప్రతి వీధిలో ధేదీప్యమైన విద్యుత్ కాంతులు విరజిమ్మాయి. యువజన, మహిళా సంఘాలు, విద్యార్థులు ,స్థానిక రాజకీయ నాయకులు ఇలా ఎవరికి వారే ప్రత్యేకంగా సంబరాలు జరిపారు. అర్థరాత్రి న్యూ ఇయర్ ప్రవేశించిన వెంటనే కుర్రకారు హుషారుగా కేరింతలు కొడుతూ బాణా సంచాపేల్చి ఉల్లాసంగా, ఉత్సాహంగా వేడుకలు జరిపారు. పలువురు ప్రముఖులను తమ ప్రాంతాలకు తీసుకువచ్చి కేక్ కట్ చేయించారు.ముఖ్యంగా బీచ్‌రోడ్‌లో వేడుకలు ఈ సారి మరింత ఉత్సాహంగా జరిగాయి. పోలీసులు వివిధ ఆంక్షలు విధించినప్పటికీ, ప్రతి ఏటా సాంప్రదాయంగా కొనసాగుతూ వస్తున్నన్న విధంగా నగర ప్రజలు కుటుంబ సమేతంగా సోమవారం రాత్రంతా బీచ్ వద్దే గడిపారు. దీంతో విశాఖ బీచ్ వద్ద ఇసుకేస్తే రాలినంత జనంగా మారింది. న్యూ ఇయర్ కళంతా విశాఖ బీచ్ వద్దే కనిపించింది. సోమవారం అర్థరాత్రి నుండి వేడుకలు మరింత జోరందుకున్నాయి. ప్రతి ఒక్కరు శుభాకాంక్షలు తెలియచేస్తూ సందడి చేశారు. దూర ప్రాంతాల్లో వున్న తమ బంధువులు, మిత్రులకు శుభాకాంక్షలు తెలియచేసేందుకు ఫోన్‌లో బిజిబిజీగా కనిపించారు.మరో వైపు నగరంలోని పండ్లు, స్వీట్ ,గ్రీటింగ్స్, పూల దుకాణాలు వినియోగదారులతో కళకళలాడాయి. మార్కెట్ అంతా కొనుగోలుదారులతో నిండిపోయింది.



జీవీఎంసీ,వుడా కార్యాలయాల్లో..

నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పలు కార్యాలయాల్లో ఉద్యోగులు, అధికారులు వేడుకలు జరుపుకున్నారు. వీఎంఆర్‌డీఏ కార్యాలయంలో వీఎంఆర్‌డీఏ కమిషనర్ బసంత్ కుమార్, జీవీఎంసీకార్యాలయంలో కమిషనర్ హరినారాయణన్ ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అధికారులు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియచేసుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నూతన సంవత్సరం అన్ని విభాగాలకు చెందిన అధికారులు,ఉద్యోగులు నూతనో త్సాహంతో పనిచేసి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అలాగే వీఎండీఏ, జీవీఎంసీ కమిషనర్‌లను పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు,వివిధశాఖల అధికారులు కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.

గాజువాకలో..



వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆయనను వివిధ వర్గాలకు చెందిన ప్రజలు కలిసి తమకు అభినందనలు తెలిపారు. గాజువాక బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం గాజువాక శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గాజువాక వర్తక సంఘం అధ్యక్షుడు తిప్పల చిన అప్పారావు జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభించారు. అందరి జీవితాల్లో అనందోత్సాహాలు వెల్లువిరియాలని అకాంక్షించారు.

కొత్త గాజువాకలో...



2019 నూతన సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకుని కొత్త గాజువాక హైస్కూల్ రోడ్డులో వున్న శ్రీనూకాంబికా అండ్ మారిడిమాంబ అమ్మవారి ఆలయ సంఘం సభ్యులు గాజువాక ప్రాంతీయులకు, నగరవాసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలియజేసారు. ఈ సంవత్సరం అందరికి అన్ని శుభాలు కలగాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నామన్నారు. ఈ నూతన సంవత్సర వేడుకల్లో ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు కర్మాగారంలో



2019 నూతన సంవత్సరాన్ని పురస్క రించుకుని విశాఖ ఉక్కు కర్మాగారంలో వేడుకలు అత్యంత ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమాన్ని మోడ్రనైజేషన్ అండ్ కేపిటల్ రిపైర్స్ విభాగ ఈడీ ప్రాజెక్ట్ నాగరాజన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి ఉద్యోగులకు కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈవేడుకల్లో ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ (మోడ్రనైజేన్) ఎల్‌భాస్కర్, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

భక్తులతో ఆలయాలు కిటకిట



నూతన సంవత్సరం ఆరంభం సందర్భంగా నగరంలోని పలు దేవాలయాలు మంగళవారం భక్తులతో కిటకిటాలాడాయి. సోమవారం అర్థరాత్రి నుండే పలు దేవాలయాలకు భక్తులు క్యూలు కట్టారు. ముఖ్యంగా సింహాచలం శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి ఆలయం,బూర్జిపేటలోని శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి ఆలయం, ఆశీలమెట్టలోని శ్రీ సంపత్ వినాయక ఆలయం, శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం, పలు శివాలయాలు,షిర్డీసాయిబాబా, తదితర ఆలయాల్లో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో ఆయా ఆలయాలు వద్ద విపరీతమైన రద్దీ ఏర్పడింది.

ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు పారిశ్రామిక వాడలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. వుడా కాలనీ డబుల్ రోడ్డులో జనసేన నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. చింతలపూడికి వివిధ రాజకీయ, వాణిజ్య, వ్యాపార, ఉద్యోగ, కార్మిక వర్గాలు కలిసి అభినందనలు తెలిపారు. చింతలపూడి యువసేన ఆధ్వర్యంలో కార్యకర్తలు గజమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అలాగే పాత గాజువాక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో వారణాశి దినేష్‌రాజ్ రూపొందించిన నువ్వే కావాలి...మళ్లీ నువ్వేరావాలి అంటూ కార్యకర్తలు వేలాది కరపత్రాలు పంపిణీ చేశారు. తొలుత ఎమ్మెల్యే పల్లా ఈ కరపత్రాన్ని అవిష్కరించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి బీసీ రోడ్డులోని టిఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నూతన సంవత్సర

అవయవదానం చేసి ప్రాణదాతలుకండి

ట్రస్టు చైర్‌పర్సన్ సీతామహాలక్ష్మీ



విలేరుల సమావేశంలో మాట్లాడుతున్న సీతామహాలక్ష్మీ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఒక్కరు శరీరదానం చేస్తే ఎనిమిది మందికి ప్రాణదానం చేసినవారం వుతారని ప్రతిఒక్కరూ అవయవదానం చేసి ప్రాణదాతలు కావాలని సావిత్రిబాయి పూలే ఎడ్యు కేషనల్ అండ్ చారిట బుల్ ట్రస్టు చైర్‌పర్సన్ జి సీతామ హాలక్ష్మీ తెలిపారు. మంగళవారం పౌర గ్రంథాలయంలో మీడియా సమా వేశం నిర్వహిం చారు. ఈసందర్భం గా ఆమె మాట్లాడుతూ ట్రస్టు ప్రారం భించి పదిసంవత్సరాలు అయిన సందర్భంగా ఈనెల మూడవతేదీన కళా భారతి లో దశాబ్ధి ఉత్సవాలు చేయనున్నట్లు అందరూ ఆహ్వాని తు లేనని తెలిపారు. గత పది సంవత్సరాలుగా దేశ వ్యాప్తంగా ప్రజలను చైతన్య వంతులను చేసి వివిధ రాష్ట్రాలలో శాఖలు ఏర్పాటుచేశామన్నారు. ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే నలభైవేల మంది శరీరదానాలకు రిజిస్ట్రే షన్ చేయడం అభినందనీ యమన్నారు. దేశవ్యాప్తంగా వున్న ట్రస్టు నిర్వా హకులకు దశాబ్ధి ఉత్సవాల్లో పురస్కారాలు అందించనున్నామన్నారు. అంయవదా నం చేయ మని ప్రజలను ఒప్పించిన తరువాత, నిపు ణులైన వైద్యులచే అవ యవాలను వేరుచేయిం చడం కూడా ఒక అతిపెద్ద కార్యచరణగా వివరించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వాన్ని కలపడానికి మూడు సంవత్సరాల సమయం పట్టిందని, సం.201 3లో జీవనదార జీవో విడుదలైందని, సం. 2015 నుం చి పనిచేస్తుందన్నారు. ఈ అవయవాలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకు రావాలని ప్రభుత్వానికి ప్రతిపాధన పంపామని, అయితే ఇప్పటికే తెలం గాణా ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, ఏపీ ప్రభుత్వ పరిశీలనలో వుందన్నారు. శరీర, అవయవ, నేత్రదా నాలతో పాటు రక్తదానాన్నికూడా చెయ్యా లని యువత చైతన్యవం తులను చేస్తున్నామన్నారు. దశాబ్ధివేడుకలకు జేడీ లక్ష్మీనారాయణ ముఖ్యఅతిధిగా హాజరవుతున్నా రని, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, జాయంట్ కలెక్టర్ జి సృజన వంటి ప్రముఖులంతా ముఖ్య అతిధు లుగా హాజరవుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో కన్యాకు మారి, రాజమా లిని, సురేఖ, ఎస్ బాబూరావు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్రను గుర్తించే పార్టీలనే ఆదరించండి

మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ



అనకాపల్లి,న్యూఎలీడర్ వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాలను గుర్తించి అభివృద్ధి చేస్తామని తమ పార్టీ ఎన్నికల మేన్‌ఫేస్టోలో పొందుపరిచిన రాజకీయ పార్టీలనే ఉత్తరాంధ్ర ప్రజలు ఆదరించాలని రాష్ట్ర మాజీ మంత్రి,ఉత్తరాంధ్ర చర్చావేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ అన్నారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లా డుతూ విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లా ల్లో దశాబ్ధాలు గడిచినా అభివృద్ధి చెందడంలో లేదన్నా రు. ప్రధానమైన గోవాడ, ఏటికుప్పాక షుగర్ ఫ్యాక్టరీ లలో కార్మికులకు వేతన బకాయిలు, ఇతరత్ర సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాయక రావుపేట, యలమంచిలి, వాండ్రాపల్లి ప్రాంతాల్లో నదులు వున్నప్పటికీ వాటిని రైతులకు,తాగునీరు అందించేందుకు ఉపయోగించడంలో విఫల మౌ తున్నట్టు పేర్కొన్నారు. మెట్రో రైలును అనకాపల్లి, భీమిలి, పెందుర్తి రూట్‌లో నడిపించేలా చర్యలు తీసుకో వాలన్నారు. ఉత్తరాంధ్ర సృజల స్రవంతికి ప్రభుత్వం రూ. 200కోట్లు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర విభజన హామీలు అమలు కేంద్రం అమలు చేయడం లేదన్నారు. ప్రత్యేక హెూదా విషయంలో మోసగించారన్నారు. ఫెథాయ్ తుఫాన్ మూలంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, రైతులను ఆదుకో వాలన్నారు. ఈ సమావేశంలో పీవీజీ కుమార్, మొల సాల కిషోర్,జెట్పీటీసీ సత్యవతి, అడపా నర్సింహ మూర్తి, పీవీజీ కుమార్, రామకృష్ణ, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

'దక్షిణం'లో నూతన సంవత్సర వేడుకలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ :దక్షిణ నియోజకవర్గ వైస్సార్ సీపీ పార్టీ ఆఫీసులో నూతన సంవత్సర వేడు కలు పార్టీ శ్రేణుల మధ్య వేడుకగా జరిగాయి ఈ సందర్భంగా సమ న్వయకర్త డా. పైడి రమణమూర్తికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపు తున్న దక్షిణ నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్ ఈ కార్యక్రమంలో మెట్ట పాండురంగారావు, సి హెచ్ ఈశ్వర రావు, కొరాడ సతీష్, బుజ్జి పాల్గొన్నారు



పీవీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీశ్రేణులు

ప్రజా ప్రతినిధులకు డాక్‌యార్డ్ ఉద్యోగుల అభినందనలు

విశాఖపట్నం,న్యూస్ లీడర్ నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర మానవ వనరులశాఖామంత్రి గంటా శ్రీనివాసరావు,అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు , యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు టి.శివశంకర్, గుంటూరు నరసింహామూర్తి, తోట రాజీవ్ తదితరులను నావిల్ డాక్‌యార్డ్ ఉద్యోగులు (కేటీబీ) కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. కొత్త సంవత్సరంలో తమ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, వీరంతా ఆకాంక్షించి ప్రముఖులను సత్కరించారు.ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, అధ్యక్షులు బత్తుల చిరంజీవి, కార్యదర్శి విజినగిరి భాస్కర రావు,ఇతర ప్రతినిధులు బీఎస్. ప్రకాశరావు,కె. సన్యాసిరావు,ప్రసాద్, బి.రవికుమార్,జి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పంచకర్లకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

పార్టీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విశాఖనగర బీజేపీ ఉపాధ్యక్షులుగా రూపా కుల రవికుమార్, ఒ ఆల్‌బర్ట్‌ను నియమిస్తూ అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది.ఈనియామక ఉత్తర్వులను విశాఖపార్లమెంట్ సభ్యులు కె హరి బాబు అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకోసం కష్టపడి పనిచేసేవారికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రధాని మోడీ ప్రజల కోసం ప్రవేశపెట్టిన పలుసంక్షేమ పథకాలు అర్హులైన వారందరికి అందేలా కృషి చేయాలన్నారు. పోలింగ్‌బూత్ స్థాయిలో పార్టీని పటిష్ఠం చేయడానికి కృషి జేయాలని పిలుపునిచ్చారు.అనంతరం పార్టీ విశాఖనగరం అధ్యక్షులు ఎం నాగేంద్ర మాట్లాడుతూ పార్టీ అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని కార్య కర్తలకు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈ



రవికుమార్,అల్‌బర్ట్‌లను అభినందిస్తున్న నాగేంద్ర



నియామక పత్రాలు అందచేసిన ఎంపీ హరిబాబు

సందర్భంగా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఆ యన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముందుగా పార్టీ నగర ఉపాధ్యక్షు లుగా ఎంపికైన ఆర్ రవికుమార్, ఓ ఆల్‌బర్ట్‌లను అభినందించి నియామక పత్రాలు అందచేశారు. అనంతరం నూతన ఉపాధ్యక్షులు ఆర్‌రవికుమార్ మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి, అభివృద్ధికి పాటుపడతానన్నారు. సంక్షేమ పథకాలను పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు చేరేలా చర్యలు చేపడతామన్నారు,ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కేశవకాంత్,సిం హాచలం, సిహెచ్ రాజబాబు, చొక్కాకుల రాంబాబు, బాలాజీ, గిరిజ, రామం, హుస్సేన్, చిన్నా, సత్తిబాబు, అన్నవరం, మణి, రామ్‌కుమార్ అప్పల నాయు డు, లలిత, పివి నారా యణరావు, శ్రీనివా స్, సత్యనారాయణ,గుండు రఘుబాబుఅధికసంఖ్యలో కార్యకర్తలు

సురభి నాటకోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జాయింట్ కలెక్టర్ సృజన

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : జనవరి 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు స్థానిక కళాభారతి ఆడిటోరియంలో సురభి నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్టు రంగసాయి నాటక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఎవివిఎస్ మూర్తి(బాదంగీర్‌సాయి) తెలిపారు. ఈ సందర్భంగా విశాఖ జాయింట్ కలెక్టర్ జి.సృజన గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆమె ప్రసంగిస్తూ 125 సంవత్సరాలకు పైగా చరిత్రకల్గిన సురభి నాటకాలనరు రంగసాయి సంస్థ గతంలో అనేక సార్లు నాటకోత్సవాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నాటకోత్సవాల్లో భాగంగా శ్రీనివాస పద్మావతికళ్యాణం, జై పాతాళభైరవి, మాయాబజార్, శ్రీకృష్ణ లీలలు నాటకాలు ప్రదర్శిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిస్ట్ అడ్డా వినోద్, బిసిసి చినబాబు తదితరులు పాల్గొన్నారు.

'పర్యాటకులకు అవగాహన కల్పించడమే లక్ష్యం'

విశాఖ ట్రావెల్ టూరిజం ఫౌండేషన్ చైర్మన్ మణిభూషన్

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: డిజిటల్ చిత్రాల ద్వారా పర్యాటకులకు అవగాహన కల్పించి పర్యాటకాభివృద్ధి చేయడమే తమ సంస్థ ప్రధానలక్ష్యమని విశాఖ ట్రావెల్ టూరిజం ఫౌండేషన్ చైర్మన్ మణిభూషన్ తెలిపారు. మంగళవారం వీజేఎఫ్‌లో సంస్థ ఆధ్వర్యంలో టీవీ టూరిజం వెభ్ చానల్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్‌మీడియా ద్వారా ప్రజలంతా మారుతున్న కాలానికి అనుకూలంగా సమాచారాన్ని అత్యంత వేగంగా తెలుసుకునే వీలుందన్నారు. ఈకార్యక్రమంలో వివిఆర్ మూర్తి, నరవ ప్రకాశరావు, సన్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించాలి



దువ్వారపు రామారావు సత్కరిస్తున్న సంఘం సభ్యులు

రాష్ట్ర బీసీ సంఘాల సమాఖ్య సంఘం అధ్యక్షుడు రామారావు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: బీసీలకు రాజకీయాలలో సముచిత స్థానం కల్పించాలని అన్ని పార్టీల నేతలు బాగా వెనుక బడిన కులాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర బీసీ సంఘాల సమాఖ్య సంఘం అధ్యక్షుడు దువ్వారపు రామారావు తెలిపారు.మంగళవాం బీసీ కులసంఘాల ఆధ్వర్యంలో సీతమ్మధార నార్ల వెంకటేశ్వరా భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనూతన సంవత్సరంలో ప్రజలంతా సఖసంతోషాలతో జీవించాలని, రాగద్వేషాలకు చోటివ్వరా దన్నారు. మానవజన్మ చాలా ఉత్తమమైందని, అవిషయమై మైధావులని, ఉత్తములని చూసి నేర్చుకోవాలన్నారు. ప్రభుత్వం బీసీలకు సంక్షేమ పధకాలు చేపడుతున్నా, బ్యాంకులు నిరాకరించడంతో అందరికీ రుణాలు మంజూరుకావడం లేదన్నారు. బ్యాంకులతో సంబందం లేకుండా ప్రభుత్వమే స్పందించి రూ.30,000 యూనిట్ వరకూ రుణం ఇవ్వడానికి ప్రతిపాదనలు జరుగుతున్నాయన్నారు. గ్రామసర్పంచ్ నుంచి పార్లమెంట్ అభ్యర్ధి వరకూ సీట్ల కేటాయింపుల్లో అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 139 బీసీ ఉపకులాలుండగా కేవలం 11 కులాల వారే లబ్ధి చెందు తున్నారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లాఅధ్యక్షుడు పెదపాటి గోవిందరావు, కార్యనిర్వాహక అధ్యక్షుడు జనార్ధనరావు, అధికారప్రతినిధి ఎంఎస్ఆర్ ప్రసాద్, కార్యదర్శి బానుకుమార్ ,కళింగకోమట్ల జిల్లా అధ్యక్షుడు లాడి కిషోర్ , గుర్రం నూకరాజు, పీవీ వెంకటరమణ, పొన్నాడ మోహనరావు, ఇమంద రమణ, కనకమహాలక్ష్మీ,అనసూయ తదితరులు

మహిళలకు చీరల పంపిణీ



పేద మహిళలను చీరలు పంపిణీ చేస్తున్న సిల్క్ సంస్థ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : స్థానిక తాటిచెట్లపాలెం ప్రాంతంలోని మహిళలకు నూతన సంవత్సర సంబరాలను పురస్కరించుకుని మహిళలకు చీరలను సిల్క్ సంస్థ పంపిణీ చేసింది. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి స్వీట్స్ పంచిపెట్టి అనంతరం మహిళలకు చీరలు పంపిణీ గావించారు. దీనిలో స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఎడిటోరియల్

పంచాంగం

శ్రీ విళంబి నామ సంవత్సరం,
దక్షిణాయనం,
హేమంత ఋతువు
మార్గశిర మాసం
బహుళపక్షం

ద్వాదశి రా. 2-11 వరకు
విశాఖ ప. 9-40 వరకు
వర్జ్యం మ. 1-54 నుండి 3-36 వరకు
దు.ము. ప. 11-37 నుండి 12-34 వరకు
రా.కా : ప.11-59 నుండి 1-36 వరకు

విశాఖపట్నం | బుధవారం 2-1-2019

కొత్త సవాళ్లు

నూతన సంవత్సరం వచ్చేసింది. 2019 అందరి జీవితాల్లోకి కొత్త వెలుగులను తీసుకురావాలని ఆశిద్దాం. ఎంతో సంబరంగా జనాలు కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఇక 2019 సంవత్సరం ఎన్నో రకాలుగా ప్రత్యేకంగా నిలవబోతోంది. రాజకీయ, సామాజిక, సినీ రంగాలకు ఈ సంవత్సరం కీలకం కూడా కాబోతోంది.రాజకీయ పరంగా చూసుకుంటే ఇది ఎన్నికల సంవత్సరం. రాబోయే ఐదేళ్ల రాజకీయ పరిణామాలనూ ఈ సంవత్సరం ప్రభావితం చేయబోతోంది. అటు లోక్ సభకు సార్వత్రిక ఎన్నికలు జరగడంతో పాటు.. కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు కూడా జరగబోతున్నాయి. అందులో ఏపీ కూడా ఉండబోతోంది. కొత్త సంవత్సరం వచ్చీరాగానే ఈ ఎన్నికల వేడి పతాక స్థాయికి చేరబోతోంది.మోడీ మళ్లీ గెలుస్తాడా.. చంద్రబాబు నిలుస్తాడా.. అనే ప్రశ్నలకు ఈ ఏడాది ప్రథమార్థమే సమాధానం లభించబోతోంది. ఏపీకి కొత్త ముఖ్యమంత్రి, దేశానికి కొత్త వ్యక్తి ప్రధానమంత్రి అవుతాడేమో చూడాల్సి ఉంది. ఇక ఈ ఏడాది సినిమాలకు కొత్త సవాళ్లు ఉన్నాయి. వసూళ్ల విషయంలో పాత రికార్డులన్నీ ఈ ఏడాది సవరణకు గురి అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారీ సినిమాలు.. అండర్ డాగ్స్ గా వచ్చి సంచలనాలు నమోదు చేసే సినిమాలు ఖాయంగా ఉండబోతున్నాయి 2019లో.ఇక క్రికెట్ కు సంబంధించి కూడా ఈ ఏడాది ప్రత్యేకమైనదే. రొటీన్ టోర్నమెంట్స్ తో పాటు.. క్రికెట్ ప్రపంచకప్ జరగబోతోంది. ఇంగ్లండ్ లో జరిగే ఈ టోర్నమెంట్‌లో ఇండియా ఫేవరెట్‌గా బరిలోకి దిగబోతోంది. సామాజికంగా కూడా కీలక పరిణామాలు చోటు చేసుకోనున్నాయి.గత ఏడాది వచ్చిన వివిధ కీలకమైన తీర్పుల రివ్యూ పిటిషన్లు ఈ ఏడాది విచారణకు రానున్నాయి. టెక్నాలజీలో ఈ ఏడాది ఫైవ్ జీ ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలుస్తోంది. అభివృద్ధి చెందిన దేశాల్లో ఫైవ్ జీ సేవలు ఆరంభం కానున్నాయి. ఇండియాలో అందుబాటులోకి వస్తాయా అనేది ప్రశ్నార్థకమే. మల్టీ నేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలు, ప్రపంచీకరణ, ఆధునీకరణ, సాంకేతికరణ మూలంగా ఇప్పుడు యువత సహజత్వానికి నోచుకోలేదు, పైగా భారతదేశ సాంప్రదాయం, పశ్చిమ దేశాల సంస్కృతి మధ్య నలిగిపోయి కొట్టుమిట్టాడుతున్నారు. ఫలితంగా న్యూ ఇయర్ అంటే బార్లు, బీర్లు, పెగ్గులు మాత్రమే అనుకొనే రోజులొచ్చాయి. డిసెంబర్ 31 పొద్దుపోయింది అంటే చాలు తల్లిదండ్రులు, గృహిణుల గుండెల్లో రైళ్లు పరిగెట్టాయి, ఏ రోడ్ ప్రమాదం జరగకుండా, డ్రింక్ డ్రైవ్ లో పట్టుబడకుండా ఇంటి యజమానులు, కుర్రోళ్ళు ఇళ్లకు చేరుకోవాలని కోటి దేవతలకు, దేముళ్ళకు మొక్కుకొంటారు. ప్రతీ సంవత్సరం ఈ న్యూ ఇయర్ నాడు రోడ్లమీద ఆకతాయిల రేసులు, యాక్సిడెంట్లు, డ్రింక్ డ్రైవ్ కేసులు షరా మామూలే. 2019 లో పర్యావరణ రక్షణ, అన్ని మతాలు, కులాలు మధ్య శాంతి సామరస్యం, మూగ జంతువుల పైన ప్రేమ, చిన్నపిల్లలు, వృద్ధులు పట్ల కరుణ, మహిళల పట్ల గౌరవం పెంపొందించుకొని, స్వీయ అభివృద్ధి కోసం పాటుపడి, గతంలో చేసిన తప్పులు సరిద్దుకొని, చేజార్చిన అవకాశాలను వినియోగించుకొని, కొత్త పంథా, వ్యూహం, సమయపాలన, క్రమశిక్షణ అలవర్చుకుని మరో కొత్త సంవత్సరంలో అడుగిడడం. కొత్త శక్తిని పుంజుకున్న రెట్టించిన ఉత్సాహంతో నూతనోధ్యాయానికి, నూతనత్వానికి నాంది పలుకుదాం. 2019 సంవత్సరాన్ని సాదరంగా ఆహ్వానిద్దాం. సర్వేజనా సుఖినోభవంతు.

ఉచిత వినోదం పంచుతున్న చంద్రులు

ఇద్దరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య ఇపుడు మాటల యుద్ధం జోరుగా సాగుతోంది. ఇద్దరూ ఒకరిని ఒకరు దారుణంగా నిందించుకుంటూ ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఉచిత వినోదం అందిస్తున్నారు. నిజానికి ఈ ఇద్దరి సంవాదం అనేక పాత విషయాలనూ, కొత్త విషయాలనూ కూడా జనాలకు పరిచయం చేస్తోంది. అన్నగారిని వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి అయ్యారు తప్ప, చంద్రబాబు స్వయం ప్రకాశకుడు కాదని కేసీఆర్ అనడం, దానికి నీ పాత్ర కూడా ఉంది కదా అప్పట్లో అని చంద్రబాబు తిరుగు సమాధానం ఇవ్వడం బట్టి చూస్తూంటే అప్పటి వెన్నుపోటుపై ప్రజలకు మరింతగా అవగాహన పెరిగింది. ఇక, తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఏపీ సీఎం, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై చేసిన వ్యాఖ్యలకు టీడీపీ నేతల ఫీజులు ఎగిరిపోయాయా? అంటే అవుననే అంటున్నారు. కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఏపీ భారతీయ జనతా పార్టీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఉదహరిస్తున్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ ఏపీకి చెందిన వాడు కాదని, అలాంటి వ్యక్తి ఏపీకి ప్రత్యేక హోదా కోసం లేఖ రాస్తామని చెబుతున్నారని, కానీ చంద్రబాబు మాత్రం దానిని స్వాగతించకుండా రాజకీయం చేస్తున్నారని వైసీపీ అధినేత జగన్ బహిరంగ సభలో మండిపడ్డారు. అలాగే, చంద్రబాబుపై కేసీఆర్ చేసిన విమర్శలపై బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి కూడా స్పందించారు. ఈ మేరకు బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ మాటలకు టీడీపీ నేతల ఫీజులు ఎగిరిపోయాయని విమర్శించారు. కేసీఆర్ తిడితే టీడీపీ నేతలు బీజేపీని తిట్టడం విడ్డూరంగా ఉందని చెప్పారు. కేసీఆర్ మాటలకు సమాధానం చెప్పే ధైర్యం చంద్రబాబుకు ఉందా అని ప్రశ్నించారు. హైకోర్టు నిర్మాణానికి కేంద్రం డబ్బులు ఇస్తే ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు. హైకోర్టు భవనాలు సిద్ధంగా ఉన్నాయని సుప్రీం కోర్టుకు చంద్రబాబు ప్రభుత్వం అబద్దాలు చెప్పిందన్నారు. కేసీఆర్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఏపీలో టీడీపీ నేతల కోసం పిచ్చాసుపత్రిని కట్టించాలని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. కేసీఆర్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక మంత్రులు, టీడీపీ నేతలు బీజేపీని టార్గెట్ చేశారన్నారు. కేసీఆర్ ఏపీకి సంబంధించి సంచలన విషయాలు మాట్లాడారని చెప్పారు. సహజంగా ఓ రాష్ట్ర సీఎం మాట్లాడితే మరో రాష్ట్ర సీఎం సమాధానం చెబుతారని, కానీ కేసీఆర్ మాటలకు టీడీపీ నేతల ఫీజులు ఎగిరిపోయి కేసీఆర్ గురించి మాట్లాడకుండా బీజేపీపై తిట్ల పురాణం మొదలుపెట్టారన్నారు. కేసీఆర్ మాట్లాడిన అంశాల మీద మాట్లాడేందుకు చంద్రబాబుకు, కేబినెట్ మంత్రులకు, టీడీపీ నేతలకు దమ్ము, ధైర్యం, నీతి, నిజాయితీ ఉన్నాయా విష్ణువర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. చంద్రబాబు ప్రభుత్వం అవినీతి మయమైన, వైఫల్య ప్రభుత్వమన్నారు. వీధిరౌడీల భాషను టీడీపీ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రెస్ మీట్ తర్వాత తెలుగుదేశం పార్టీ నేతలు, ఏపీ కేబినెట్ మంత్రులు కల్లుతాగిన కోతుల్లా అరుస్తున్నారని విష్ణువర్ధన్ రెడ్డి నిప్పులు చెరిగారు.

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య ఇపుడు మాటల యుద్ధం జోరుగా సాగుతోంది. ఇద్దరూ ఒకరిని ఒకరు దారుణంగా నిందించుకుంటూ ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఉచిత వినోదం అందిస్తున్నారు. నిజానికి ఈ ఇద్దరి సంవాదం అనేక పాత విషయాలనూ, కొత్త విషయాలనూ కూడా జనాలకు పరిచయం చేస్తోంది. అన్నగారిని వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి అయ్యారు తప్ప, చంద్రబాబు స్వయం ప్రకాశకుడు కాదని కేసీఆర్ అనడం, దానికి నీ పాత్ర కూడా ఉంది కదా అప్పట్లో అని చంద్రబాబు తిరుగు సమాధానం ఇవ్వడం బట్టి చూస్తూంటే అప్పటి వెన్నుపోటుపై ప్రజలకు మరింతగా అవగాహన పెరిగింది చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడా నికి కేసీఆర్ కుట్ర చేస్తారా, ఎన్టీఆర్‌ను గద్దె దించు తారా అని వారు ప్రశ్నిస్తున్నారు. ఆ అవకాశమే ఉంటే కేసీఆరే అప్పట్లో సీఎం అయ్యేవారని కూడా చెబుతున్నారు. ఇవన్నీ ఇలా ఉంటే రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య పొసగని వాతా వరణం ఇపుడు బాగా కనిపిస్తోంది. ఈ ఇద్దరూ విడివిడిగా జాతీయ రాజకీయాలపై తమ ఆధిపత్యాన్ని చూపించాలని ఆరాటపడుతున్నారు. చిత్రమేమిటంటే ఇద్దరికీ కలిపి 42 ఎంపీ సీట్లు ఉన్నాయి. ఇద్దరూ కలిస్తే మమతా బెనర్జీ, మాయవతి, అఖిలేష్‌యాదవ్ వంటి వారిని కట్టడి చేయడమే కాదు, తెలుగు వారికి మరోమారు ప్రధాని పీఠం ఎక్కే అవకాశం కూడా లభిస్తుంది. కానీ చూడబోతే ఈ ఇద్దరూ ఎపుడూ కలిసే అవకాశాలే కనిపించడంలేదు. ఎప్పటికపుడు ఒకరిని ఒకరు నిందించుకుంటూ ఇతర రాష్ట్రాల వారిని మాత్రం బాగా నమ్ముతున్నారు. ఏపీలో గత నాలుగున్నరేళ్ల కాలంలో రెండు రాష్ట్రాల మధ్య సయోధ్య కనిపించలేదు. ప్రతీ విషయంలోనూ కయ్యానికే కాలు దువ్వడం జరిగింది. ఇక, తెలంగాణాలో రెండవమారు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడ్డారు. అందువల్ల మరో అయిదేళ్ల వరకూ అక్కడ రాజకీయ పరిస్తితిలో ఏ మార్పు రాదు, ఏపీలో మరికొద్ది నెలలలో ఎన్నికలు జరగబోతున్నాయి. అందులో కనుక మార్పు వస్తేనే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సఖ్యత పెరుగుతుంది.



కేసీఆర్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. పదేళ్లు ఉన్నప్పటికీ చంద్రబాబు ఎందుకు పారిపోయి వచ్చారని కేసీఆర్ అడుగుతున్నారని, దానికి సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రజల కోసం కాదన్నారు. ఎమ్మెల్యేలను ఎలా కొనుగోలు చేశారన్నారు. ఇదంతా ఇలా ఉంటే కేసీఆర్‌పై ఏకంగా టీడీపీ మంత్రులు దండయాత్రలే చేస్తున్నారు. నీ పాలన నీవు చేసుకోకుండా ఏపీతో గిల్లికజ్జాలు ఎందుకు పెట్టుకుంటావంటూ గట్టిగా నిలదీస్తున్నారు. దానికి తెలంగాణా నాయకుల స్పందన కూడా అలాగే ఉంది. మా జోలికి వచ్చిందే మీరు, మీరు ఇపుడు నీతులు చెప్పడమేంటని వారు కడిగిపారేస్తున్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడానికి కేసీఆర్ కుట్ర చేస్తారా, ఎన్టీఆర్‌ను గద్దె దించుతారా అని వారు ప్రశ్నిస్తున్నారు.

ఆ అవకాశమే ఉంటే కేసీఆరే అప్పట్లో సీఎం అయ్యేవారని కూడా చెబుతున్నారు. ఇవన్నీ ఇలా ఉంటే రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య పొసగని వాతావరణం ఇపుడు బాగా కనిపిస్తోంది. ఈ ఇద్దరూ విడివిడిగా జాతీయ రాజకీయాలపై తమ ఆధిపత్యాన్ని చూపించాలని ఆరాటపడుతున్నారు. చిత్రమేమిటంటే ఇద్దరికీ కలిపి 42 ఎంపీ సీట్లు ఉన్నాయి. ఇద్దరూ కలిస్తే మమతా బెనర్జీ, మాయవతి, అఖిలేష్‌యాదవ్ వంటి వారిని కట్టడి చేయడమే కాదు, తెలుగు వారికి మరోమారు ప్రధాని పీఠం ఎక్కే అవకాశం కూడా లభిస్తుంది. కానీ చూడబోతే ఈ ఇద్దరూ ఎపుడూ కలిసే అవకాశాలే కనిపించడం లేదు. ఎప్పటికపుడు ఒకరిని ఒకరు నిందించుకుంటూ ఇతర రాష్ట్రాల వారిని మాత్రం బాగా నమ్ముతున్నారు. ఏపీలో గత నాలుగున్నరేళ్ల కాలంలో రెండు రాష్ట్రాల మధ్య సయోధ్య కనిపించలేదు. ప్రతీ విషయంలోనూ కయ్యానికే కాలు దువ్వడం జరిగింది. ఇక, తెలంగాణాలో రెండవమారు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడ్డారు. అందువల్ల మరో అయిదేళ్ల వరకూ అక్కడ రాజకీయ పరిస్తితిలో ఏ మార్పు రాదు, ఏపీలో మరికొద్ది నెలలలో ఎన్నికలు జరగబోతున్నాయి. అందులో కనుక మార్పు వస్తేనే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సఖ్యత పెరుగుతుంది. ఉదాహరణకు ఏపీలో వైసీపీ అధినేత జగన్ పార్టీ విజయం సాధిస్తే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య పూర్వపు వాతావరణం ఉండడమే కాకుండా ఇద్దరూ కలసి ఢిల్లీ స్దాయిలో ఏకమై రాజకీయాలు చేసే వీలు కూడా కుదురుతుంది. అదే చంద్రబాబు మరో మారు కనుక వస్తే ఈ ఇద్దరూ మళ్లీ కీచులాడుకోవడం ఖాయంగా కనపిస్తోంది. దీనివల్ల తెలుగు రాష్ట్రాల అభివృద్ధి సైతం కుంటుపడుతోంది. మరీ ముఖ్యంగా చూసుకుంటే ఏపీలో ప్రగతి నిలిచిపోతోంది. ఓ వైపు కేంద్రంతో , మరో వైపు పొరుగు రాష్ట్రంతో ఘర్షణలు పడుతూ చంద్రబాబు చేస్తున్న పాలన వల్ల ప్రజలకు రాజకీయం తప్ప ఒరిగేది ఏమీ లేదన్నది స్పష్టమవుతోంది.

నేను శరీరాన్ని కాదు...

మీ భౌతిక శరీరంలో ఈ ప్రశాంతత, మీ చుట్టూ ఏం జరుగుతున్నా సరే, మీ చుట్టూ వున్న వాటితోటి వచ్చే ఈ మౌలిక ప్రశాంతత ఎంతో ముఖ్యం. ఏది ఏమి జరుగుతున్నా, అప్పుడు ఒకరకమైన నిశ్చలత్వం వస్తుంది. అదే ఎంతో ముఖ్యమైనది.

మీరు ఒక విషయం తెలుసుకోవాలి – ఏదైతే ఒక స్థాయి హాయికి చేరుకోలేదో అది మిమ్మల్ని వదిలి పెట్ట డానికి సిద్ధంగా ఉండదు. ఏదయితే హాయిగా లేదో అది ఎప్పుడు మిమ్మల్ని పట్టుకుని ఉంచుకుంటుంది. మీరు ఇక్కడ కూర్చుని 'నేను శరీరాన్ని కాదు, నేను శరీరాన్ని కాదు, నేను శరీరాన్ని కాదు' అన్నా సరే, మీ శరీరం అది వినదు. అది మిమ్మల్ని భౌతికతను దాటి పోనివ్వదు. మీ శరీరం, మీ దేహం ఒక రకమైన హాయిగా ఉన్న స్థితికి చేరుకోవాలి. అప్పుడు మీ శరీరం మీరు ఆవలకి చేరుకోవడానికి సరే అంటుంది. అది సరే అనకపోతే మీకు మరో మార్గం లేదు. అందుకని ఈ దేహాన్ని ఒక హాయిలో ఉంచడం అన్నది ఎంతో అవసరం. ఈ సమయానికి, అంటే మహాశివరాత్రి వచ్చేవరకు దీనికి ఎంతో ప్రాముఖ్యత చెందింది. ఇది ఈ పంచభూతాలు ఎలా ప్రవర్తిస్తాయి అన్నదాన్ని బట్టి ఈ భూమండలం ఎలా ఉంటుంది అన్నదాన్ని బట్టి మీరు కనుక మీ సాధన సరైన క్రమం లో చేసినట్లయతే అవి ఎంతో ఫలవంతంగా ఉంటాయి. సాధనా సమయం అంటే మీరు నమ్రతతో ఉండా ల్సిన సమయం. మీరు ఈ భూమండం మీద మరొక ప్రాణి అంతే. మీరు మీ గురించి ఏదో ఆలోచించు కుంటూ ఉండి ఉండచ్చు. కానీ నిజం ఏవిటంటే మీరు ఈ భూమండలం మీద మరో ప్రాణి మాత్రమే. మీరు కేవలం ఇలా మరో ప్రాణిగా ఉండగలిగితే, ఇది ఎంతో గొప్ప విషయం. ఇది ఎంతో అద్భుతమైన వరం. మీరు ఈ భూమండలం మీద మరో ప్రాణి అంటే ఈ సృష్టి కర్త మిమ్మల్ని సృజించారని అర్థం. మీరు ఓ చీమైనా, ఓ పురుగయినా, ఓ బొద్దింకయినా సరే, లేదా ఓ మనిషి ఐనా సరే మీరు ఈ భూమండలం మీద ఓ ప్రాణి అంటేనే ఈ సృష్టికర్త స్పర్శ మీకు తగిలిందని అర్థం. మీకు మీరు ఓ భిన్నమైన వ్యక్తి అని మీరు ఆలోచించుకుంటూ ఉండి ఉండచ్చు. మీరు వ్యక్తిత్వం గురించి మాట్లాడుతున్నప్పుడు మీరు నేను ఓ భిన్నమైన ప్రాణినా లేదంటే ఈ సృష్టిలో ఓ భాగాన్నా అని ఆలోచించాలి. మీరు ఒక్కసారి ఇది ప్రయత్నించి చూడండి – మీరు నోరు మూసేసుకొని, మీ ముక్కు మూసి ప్రయత్నించి చూడండి. కొన్ని క్షణాల్లోనే, మీ అంతట మీరు ఇక్కడ జీవించడం లేదు అని మీకు తెలుస్తుంది. ఈ సృష్టి అన్నది ఎప్పుడూ మీకు ఊతాన్ని ఇస్తూ ఉంటేనే మీరు ఇక్కడ ఉండగలరు. లేదంటే, మీరు ఇక్కడ ఉండలేరు. ఒకసారి మీకు ఈ విషయం అర్థమైదనుకోండి అప్పుడు ఈ వ్యవస్థంతా కూడా ఒక రకమైన హాయిగా ఉండే స్థితికి చేరుకుం టుంది. మీరు ఈ ఉనికిలో అలా హాయిగా ఎప్పుడు ఉండగలు గుతారు..? మీరు ఈ ఉనికిలో ఒక భాగమైన పుడు మాత్రమే...!



దిన ఫలాలు

బుధవారం -2-1-2019

మేషం: కొత్తమిత్రులు పరిచయమై సాయం అందిస్తారు. విందువినోదాలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ప్రముఖుల నుంచి వచ్చిన ఆహ్వానాలు ఆనందం కలిగిస్తాయి.

వృషభం: ప్రయత్నాలు అంతగా అనుకూలించవు. రాబడి తగ్గుతుంది. చేపట్టిన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సాయం అందుకుంటారు.

మిథునం: చిన్ననాటి మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఇంట్లో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. విలువైన వస్తువులు, వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

కర్కాటకం: కుటుంబసభ్యులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారమై ఊరట చెందుతారు. ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి.

సింహం: చేపట్టిన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. ఇంటర్వ్యూలు అందుకుంటారు. ధన, వస్తులాభాలు పొందు తారు. ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

కన్య: మిత్రుల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి. బాధ్యతలు పెరుగుతాయి. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

తుల: ముఖ్యమైన కార్యక్రమాలలో తొందరపాటు తగదు. ఆకస్మిక ధనలాభం పొందుతారు. సంతానం నుంచి కీలక సమాచారం అందుకుంటారు. భాగస్వామ్య వ్యాపారాలు విస్తరిస్తారు.

వృశ్చికం: చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. ప్రయత్నాలు ఫలిస్తాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. సంతానం నుంచి విలువైన సమాచారం అందుతుంది.

ధనుస్సు: శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. పనులలో పురోగతి సాధిస్తారు. విందువినోదాలలో పాల్గొంటారు. ఆర్థికాబి, వృద్ధి సాధిస్తారు. భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

మకరం: కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ముఖ్యమైన వ్యవహారాలలో ఒడిదొడుకులు ఎదురైనా మిత్రులు సాయం అందిస్తారు. స్వల్ప లాభాలు పొందుతారు.

కుంభం: శత్రువులు సైతం మిత్రులుగా మారతారు. ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడతారు. ఋణ ఒత్తిడులు తీరి ఊరట చెందుతారు. మానసిక ప్రశాంతత పొందుతారు.

మీనం: వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. ఆకస్మిక ధనలాభం పొందుతారు. సంతానం నుంచి కీలక సమాచారం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

ప్రాణాలు కాపాడింది!



రోడ్డు మీద యాక్సిడెంట్ జరిగితే చూసీ చూడనట్టు వెళ్లిపోతుంటారు. కాపాడండి అన్నా కనీసం అంబులెన్స్‌కి ఫోన్ చేసేంత సమయం కూడా ఉండదు కొందరికి. వారిలా ఆమె కూడా నాకెందుకులే అనుకొని ఉంటే ప్రమాదానికి గురైనవారు దవాఖానలో చికిత్స తీసుకునేవారు కాదు. ఎవరామె?

కేరళలో ఒక రోడ్డు ప్రమాదం చోటుచేసుకున్నది. కారులో ఉన్న 44 యేండ్ల మహిళ, గీతా సంతోష్‌లకు బాగా గాయాలయ్యాయి. కారుని చూస్తే పనికొచ్చే ఆనవాళ్లెక్కడా కనిపించడం లేదు. అందులోని వారు కాపాడమని అర్థిస్తున్నారు.కానీ ప్రమాదాన్ని వినోదంలా చూస్తూ నిలుచున్నారు అక్కడి ప్రజలు. మనోరమ ఆన్‌లైన్‌లో వీరిని కాపాడండి అంటూ న్యూస్ నడుస్తుంది. ఈ వార్త ఒక మహిళ వరకు వెళ్లింది. ఇంతమంది జనం ఉన్నా ఇంకెవరో వచ్చి కాపాడాలి. మనుషులు రాను రాను మృగాలకన్నా హీనంగా మారుతున్నారనుకున్నది ఆమె. ప్రమాదానికి దగ్గర్లో ఉన్న స్కూల్‌కి చుట్టాల అబ్బాయిని వదలిపెట్టడానికి వెళ్లింది తను. వార్త తెలియగానే వెంటనే వెనక్కి తిరిగి ప్రమాద స్థలాన్ని చేరుకుంది. అందరిలా చూస్తూ ఉండలేదు. వారిని పక్కకు నెట్టి ముందుకు వెళ్లింది. కారులో ఇరుక్కుపోయి రక్తం ధారాలుగా ప్రవహిస్తున్న వారిని చూసి బాధతో అంబులెన్స్‌కు ఫోన్ చేసి దవాఖానకు చేర్చింది. కుటుంబ సభ్యులకు విషయాన్ని తెలియజేసింది. తన మానవత్వం వల్లే రెండు ప్రాణాలు బతికేలా చేసింది. నీ రుణం ఎలా తీర్చుకోవాలని కుటుంబ సభ్యులు అమెని అభినందనలతో ముంచెత్తసాగారు.

చరిత్రలో ఈరోజు -జనవరి 2



1920 : అమెరికన్ రచయిత మరియు బోస్టన్ విశ్వవిద్యాలయం లో జీవరసాయన శాస్త్రం ప్రొఫెసర్ ఐజాక్ అసిమోవ్ జననం.

1954 : భారతదేశ మొదటి రాష్ట్రపతి డా. రాజేంద్ర ప్రసాద్ చేత భారతరత్న , పద్మ భూషణ్ మరియు పద్మ విభూషణ్ పురస్కారాలు ప్రారంభించబడినవి.

1958 : "ఆహుతి ప్రసాద్" గా పేరొందిన ప్రఖ్యాత నటుడు అడుసుమిల్లి జనార్ధన వరప్రసాద్ జననం.

1957 : ప్రముఖ సినీనటుడు ఎ.వి.యస్ జననం.

1959 : భారత మాజీ క్రికెట్ క్రీడాకారుడు కీర్తి ఆజాద్ జననం.

1960 : భారతదేశపు మాజీ క్రికెట్ ఆటగాడు రామణ్ లాంబా జననం.

2007: ప్రముఖ తెలుగు సాహితీ విమర్శకుడు వల్లంపాటి వెంకటసుబ్బయ్య మరణించారు. వల్లంపాటి 1937, మార్చి 15 న చిత్తూరు జిల్లా రొంపిచర్ల లో జన్మించాడు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా వృత్తిని ప్రారంభించి, ఇంగ్లీషులో ఎం.ఏ చేసి, తరువాత హైదరాబాదులోని సెంటర్ ఫర్ ఇంగ్లీష్ అండ్ ఫారెన్ లాంగ్వేజెస్ నుంచి ఎం.లిట్ పొందాడు. మదనపల్లె బీసెంట్ థియేసాఫికల్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేసి పదవీ విరమణ చేసాడు. వల్లంపాటి కథకుడిగా తన రచనా వ్యాసంగాన్ని మొదలుపెట్టాడు. పరిష్కారం, మిథ్య మొదలైన కథానికలు 40 దాకా ప్రచురించాడు. ఆయన రాసిన ఇంద్రధనస్సు, దూర తీరాలు నవలలు ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో బహుమతులు పొందాయి. వల్లంపాటి సాహితీ విమర్శకుడిగా సుప్రసిద్ధుడు. ఆయన రాసిన కథా శిల్పం, నవలాశిల్పం, విమర్శా శిల్పం పుస్తకాలు తెలుగు సాహిత్య విమర్శకు ప్రామాణికాలు.

అనువాదకుడిగా కూడా ఆయన ప్రసిద్ధుడే. ఇంగ్లీషు నుంచి, కన్నడం నుంచి తెలుగులోకి ఎన్నో గ్రంథాలు, కథలను అనువదించాడు. తస్లీమా నస్రీన్ రచించిన లజ్జ, బ్రిటిష్ రచయిత ఇ.హెచ్.కార్ రచించిన చరిత్ర అంటే ఏమిటి...? ఆయన చేసిన అనువాద రచనలలో కొన్ని. ఆయన రాసిన కథాశిల్పం రచనకు 1999 సంవత్సరానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. ఇదే పుస్తకానికి తెలుగు విశ్వవిద్యాలయం ఉత్తమ సాహిత్య విమర్శ గ్రంథంగా ఎంపిక చేసి, సత్కరించింది.

మహాభారతం

ఒకప్పుడు అభిమన్యుని మృతికి, ఇప్పుడు ఘటోత్కచుని మృతికి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను కర్ణుడే కారణమని రగలిపోయాడు ధర్మరాజు. అతని అంతు చూసేందుకు పరుగులు తీశాడు. కృష్ణుడు వారించినా వినలేదతను. వ్యాస మహర్షి కల్పించుకున్నాడప్పుడు. అనునయిం చాడతన్ని. దాంతో వెనక్కి తగ్గాడు. అయినా దృష్టద్యుమ్నుని ఇలా ఆజ్ఞాపించాడు. "గురుదేవులు ద్రోణుని వినాశనం కోసమై అవతరించిన నిన్ను అడ్డుకోవడం ఎవరి తరం? విజృం భించు! ద్రోణుడిక ఉండకూడదు"నకుల సహదేవులు, ద్రుపద విరాట భూపతులు, ద్రౌపదీ కుమారులు, సాత్యకి మొదలుగాగల యోధాగ్రేసులను ఉద్దేశించి మళ్ళీ ఇలా అన్నాడు. "మహా వీరులారా! అర్జునుని ముందుంచుకుని మీరంతా ద్రోణ వధకై ప్రయత్నించండి! గురుదేవులు ఈ భూమ్మీద ఉండరాదు"మహారాజు హెచ్చరికతో వారంతా ద్రోణునిపై విజృంభించారు. విరుచుకుపడుతోన్న పాండవ ప్రముఖుల్ని చూసి ఆ మహాస్త్రవేత్త సన్నగా నవ్వుకున్నాడు. వెను వెంటనే క్రోధావేశంతో వివిధ శస్త్రాస్త్రాలను ప్రయోగించి వారిని ఎదుర్కొన్నాడు.ఉభయపక్ష ప్రము ఖులు పోరాడుతున్నా, వారెంతగా ప్రోత్సహిస్తున్నా సైనికులు ముందడుగు వేయలేని పరిస్థితి ఏర్పడింది. నిద్రకళ్ళతో సైనికులు తూలిపోసాగారు. దాహంతో కళ్ళు తేలవేయసాగారు. అయినా శక్తుల్ని కూడదీ సుకుని యుద్ధోన్మాదంతో విజృంభించసాగారు. దివి టీల వెలుగు మందగించింది. కారు చీకట్లు అలము కున్నాయి. దాంతో తమ వారెవరో పగవారెవరో తెలుసుకోలేని స్థితిలో సైనికులు ఆత్మీయ పక్షం వారినే హతమార్చుకోసాగారు. అది గమనించాడు అర్జునుడు.

"సైనికులంతా నిద్రమత్తులో తూలుతున్నారు. యుద్ధాన్ని కాసేపు విరమించి చంద్రోదయం అయిన వెంటనే మళ్ళీ యుద్ధానికి సన్నద్ధమవుదాం" అన్నాడు. 'సరే'నన్నారంతా. యుద్ధరంగాన్ని వీడి శిబిరాల వైపు తరలిపోయారు. నిద్ర సుఖం ఎరుగదన్నది నిజం. అంతా ఎక్కడపడితే అక్కడ ఎలా పడితే అలా నిద్రిం చసాగారు. క్షణంలో సగంలా గడిచింది. చంద్రోద యం అయింది. సంగ్రామం మళ్ళీ మొదలయింది. ద్రోణాచార్యుని దుర్యోధనుడు సమీపించాడు. ఇలా అన్నాడు."అలసిపోయిన పాండవులను అదను చూసి అం తమొందించక ఆలస్యం ఎందుకు చేస్తున్నట్టు? మా మీద కన్నా పాండవుల మీదే మీకు శిష్య వాత్సల్యం ఎక్కువను కుంటాను. అందుకే చూసీ చూడక వూరుకుంటున్నారు. లేకపోతే మీ ముందు వారెంత? వారి బతుకెంత? అయినా తప్పు మీది కాదు, నాది"దుర్యోధనుని మాటలకు అంతెత్తున ఎగిరిపడ్డాడు ద్రోణుడు."నువ్వు ఎవరిని దృష్టిలో పెట్టుకుని అంటున్నావో నాకర్థమయింది. అర్జునుడు యుద్ధంలో అలసిపోయాడని అనుకుంటున్నావు. అది నీ భ్రమ!



అశ్వత్థామ చనిపోయాడు

ఖాండవవన దహనం గురించి నీకు తెలుసు కదా! ఆ దేవేం ద్రునే ఎదిరించిన వాడు అర్జునుడు. ఘోషయాత్ర సంగతి కూడా తెలుసు నీకు! చిత్రసేనాది గంధర్వులందరినీ మట్టుబెట్టాడు. నివాత కవచ కాలకేయాది రాక్షసుల్ని సునాయసంగా అంతం చేసిన అర్జునుని ఎవరూ అంత సులభంగా ఎదుర్కొన లేరు. తెలిసీ తెలియక మాట్లాడడం మంచిది కాదు" "అర్జు నునితో మీరు పోరాడలేనన్నప్పుడు మీకిష్టం అయిన వారితోనే మీరు పోరాడండి! అర్జునుని సంగతి నేను చూసుకుంటాను. కర్ణ, దుశ్శాసన, శకునులతో ఆ సవ్య సాచిని నేను ఎదుర్కొంటాను" అన్నాడు దుర్యో ధనుడు. ఆ మాటలకు పగలబడి నవ్వాడు ద్రోణుడు. ఇలా అన్నాడు."తప్పేమీ లేదు!

అర్జునుని నువ్వు ఎదుర్కొనవచ్చు! వెళ్ళిరా" "రారాజుగా నువ్వు అనుభవించని భోగభాగ్యాలు లేవు. చేపట్టని రాజ్యాధికారం లేదు.

అంబరాన్నంటిన కొత్త సంవత్సర సంబరం



దాడిని గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

అనకాపల్లిటౌన్, (న్యూస్‌లీడర్): నూతన సంవత్సర దినోత్సవ సందర్భంగా మాజీ మంత్రి దాడి వీరభద్రరావు స్వగృహం ఆయన అభిమానులతో కళకళలాడింది. పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చి దాడికి శుభాకాంక్షలు తెలియజేశారు. అమరావతి కేటరర్స్ అధినేత కొణతాల గోపీకృష్ణ ప్రత్యేక అభినందనలు తెలిపారు.అలాగే దాడి అభిమానులు దాడిని గజమాలతో సత్కరించారు. అభిమానుల మధ్య దాడి నూతన సంవత్సర సందర్భంగా తయారు చేయించిన కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో దాడి తనయులు జగన్ ప్రభాకర్, రత్నాకర్, జయవీర్‌తో పాటుగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు, కొణతాల సత్యనారాయణ, కొణతాల రాజేంద్ర, కొణతాల మురళికృష్ణ, కోరిబిల్లి పరి, సాలాపు సూరి అప్పారావు, దాడి భోగలింగేశ్వరరావు,విల్లూరి శివ సూర్యనారాయణ, పెతకంశెట్టి జగన్మోహన్, పీవీ రమణ, విల్లూరి రాము,కొణతాల కాశీ విశ్వనాథం, భీశెట్టి కృష్ణ అప్పారావు,బొడ్డపాటి రాజారావు,ఓమాల కాశి, దొడ్డి బుద్ద సత్యనారాయణ,మళ్ల బుల్లిబాబు, డాక్టర్ రామ్మూర్తి, వేగి దొరబాబు, వేల్పులవీధి గౌరీపరమేశ్వరుల ఉత్సవ కమిటీ ప్రతినిధులు దోమరౌతు రామారావు,నల్లల దేముళ్లు,చవితిన కనకారావు, గుమ్మాల నాగేశ్వరరావు, జీవీఎంసీ అధికారులు జెడ్సీ షేక్ సుభాని,నూకాంబిక దేవస్థాన ఈఓ ఎన్.సుజాత, జోనల్ కమిషనర్ బి.రాము, జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ, ఇంజినీరింగ్ అధికారులు, తహసీల్దార్ బీవీ రాణి, డీసీహెచ్ఎస్ నాయక్, వైసీపీ, సీపీఐ ,సీపీఎం నాయకులు, డైట్, డీవీఎన్, దాడి సత్యనారాయణ, సర్వేపల్లి కళాశాలల ఉపాధ్యాయులు,గౌరీపంచాయతన దేవాలయ కమిటీ ప్రతినిధులు కర్రి సన్యాసినాయుడు, బొడ్డేడ రాము, బుద్ద సత్యనారాయణ, పెంటకోట సుబ్రహ్మణ్యం, బుద్ద మురళితాతారావు, దాడి విశ్వనాథం, గౌరీ పీఏసీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘ నేతలు,పలువురు మాజీ కౌన్సిలర్లు, బెల్లం మార్కెట్ కార్మికులు, వర్తకులు దాడికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఉపాధ్యాయ ప్రతినిధుల సమక్షంలో ఆవిష్కరించారు.



కొణతాలకు శుభాకాంక్షలు తెలుపుతున్న రాష్ట్ర మంత్రి కిడారి శ్రావణ్

కొణతాలకు అభినందనలు: మాజీ మంత్రి కొణతాల రామ కృష్ణకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు ప్రాంతాల నుంచి అభిమా నులు తరలివచ్చి అభినందనలు తెలిపారు. గవరపాలెంలోని సుబ్ర హ్మణ్యం ఘాట్ వద్ద జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో రాష్ట్ర మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ, ఏఎంసీ మాజీ చైర్మన్ మలసాల కిశోర్, మాజీ సర్పంచ్ చిన్ని వల్లభ నారాయణరావు, సాయిబునాయుడు, గౌరీపీఏసీఎస్ చైర్మన్ కర్రి మహలక్ష్మినాయుడు,బుద్ద మహలక్ష్మినాయుడు,పీలా నాగశ్రీను (గొల్లబాబు),బుద్ద తాతారావు,విల్లూరి ధర్మరాజు,కర్రి సత్యనారాయణ, పొలిమేర పూర్ణచంద్రరావు, పెంటకోట రమణబాబు, భీశెట్టి రాము, కాండ్రేగుల చందు తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుండగా కొణతాల సోదరులు లక్ష్మినారాయణ (పెదబాబు), రఘునాథ్, కొణతాల బాల సుబ్రహ్మణ్యం, కేకును కట్ చేశారు.అలాగే బెల్లం మార్కెట్ వర్తకులు, కార్మికులు, ఆదినారాయణ మహిళా కళాశాల అధ్యాపకులు, గౌరీపంచాయతన దేవాలయ కమిటీ ప్రతినిధులు పెంటకోట సుబ్రహ్మణ్యం, బుద్ద మురళితాతారావు, దాడి విశ్వనాథం,వేల్పులవీధి గౌరీపరమేశ్వరుల ఉత్సవ కమిటీ ప్రతినిధులు దోమరౌతు రామారావు,నల్లల దేముళ్లు,చవితిన కనకారావు, గుమ్మాల నాగేశ్వరరావు,నూకాంబిక దేవస్థాన ఈఓ ఎన్.సుజాత జీవీఎంసీ అధికారులు జెడ్సీ బి.రాము, జీవీఎంసీ అధికారులు, వేల్పులవీధి గౌరీపరమేశ్వరుల ఉత్సవ కమిటీ ప్రతినిధులు దోమరౌతు రామారావు,నల్లల దేముళ్లు,చవితిన కనకారావు, గుమ్మాల నాగేశ్వరరావు,నూకాంబిక దేవస్థాన



ఎమ్మెల్యే పీలాకు శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ నాయకులు, వివిధ సంఘాల నాయకులు

ఈఓ ఎన్.సుజాత , మాజీ కౌన్సిలర్లు, ఆర్ఈసీఎస్ ఉద్యోగులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చాలను అందజేశారు.

శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంవద్ద ఎమ్మెల్యే పీలా...

ముందుగా ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, విజయలక్ష్మి దంపతులు నూకాంబికను దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణను నూతన సంవత్సర సందర్భంగా నియోజకవర్గ పరిధిలో గల పలువురు నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు బుద్ద నాగజగదీశ్వరరావు, డా॥కె.కె.వి.ఏ.నారాయణరావు, తాకాశి ఉమామహేశ్వరరావు(బాబు), ఎం.పి.పి.లు కొణతాల వెంకటసావిత్రి, పెంటకోట సుబ్బలక్ష్మి, జెడ్పిటిసిలు మలసాల ధనమ్మ, పల్లె గంగాభవానీ, మళ్ల సురేంద్ర, మలసాల రమణారావు, కొణతాల శ్రీనివాసరావు, డా॥కె. విష్ణుమూర్తి, సత్యవతి, గుత్తా ప్రభాకరచౌదరి, కరణం శ్రీనివాసరావు(చెక్కలన్న), శెట్టి వెంకటరమణ, బొడ్డేడ మురళి, బొలిశెట్టి శ్రీనివాసరావు, బి.ఎస్.ఎం.కె. జోగినాయుడు, నిమ్మదాల త్రినాధరావు, కొణతాల రత్నకుమారి, అర్రెపు కామేశ్వరరావు, దాడి వాసు, కాయల మురళి, వేగి గోపి, వేగి వెంకటరావు, ఆర్డీఓ ఎంవీ సూర్యకళ,, తహశీల్దార్‌లు బీవీ రాణి, జ్ఞానవేణి,, ఎంపీడీఓలు వెంకటరమణ, సత్యనారాయణ, డీఎస్పీ కేవీ రమణ, సీఐ అవతారం, జీవీఎంసీ జోనల్ కమిషనర్ రాము, డీఈ వెంకటేశ్వరరావు, టీపీఆర్‌వో రమేష్, ఏఈ రాజశేఖర్, ఇంజనీరింగ్ అధికారులు, బిల్డింగ్ ఇనస్పెక్టర్లు, డీసీహెచ్ఎస్ నాయక్, సూపరింటెండెంట్ డాక్టర్ జగన్మోహన్, ఎన్టీఆర్ వైద్యాలయ సిబ్బంది,ఎంఈఓ దివాకర్, ఏపీపీ మళ్ల జయరాం, బొడ్డేడ రాజగోపాల్, రాజశేఖర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిల్లా హరశ్రీనివాసరావు, ప్రతినిధులు, వేల్పులవీధి గౌరీపరమేశ్వరుల ఉత్సవ కమిటీ ప్రతినిధులు దోమరౌతు రామారావు,నల్లల దేముళ్లు,చవితిన కనకారావు, గుమ్మాల నాగేశ్వరరావు,ఉపాధ్యాయ సంఘ నేతలు,పలువురు మాజీ కౌన్సిలర్లు, బెల్లం మార్కెట్ కార్మికులు,వర్తకులు,వ్యవసాయపరిశోధనాస్థానం శాస్త్రవేత్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చాలను అందజేశారు. గౌరీ పంచాయతన దేవాలయం కమిటి ప్రతినిధులు కర్రి సన్యాసినాయుడు, బొడ్డేడ రాము, బుద్ద సత్యనారాయణ, పెంటకోట సుబ్రహ్మణ్యం, జార్జి క్లబ్ అధ్యక్ష, కార్యదర్శిలు కడిమిశెట్టి రాంజీ, కాండ్రేగుల కృష్ణఅప్పారావు, కేవీఎల్ గణేష్, క్లబ్ ప్రతినిధులు, ఎన్టీఆర్ మార్కెట్ కొలగార్లు, కళాసీల సంఘ ప్రతినిధులు, గవరపాలెం గౌరీ పరమేశ్వరుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొణతాల సంతోష్‌నాయుడు తదితరులు ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, సతీమణి విజయలక్ష్మిలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

జగన్‌కు అభినందనలు: మున్సిపల్ మాజీ చైర్మన్ కొణతాల జగన్నాథరావు నాయుడు(జగన్)కు నూతన సంవత్సర సందర్భంగా అభినందనలు వెల్లువెత్తాయి. వేల్పులవీధి గౌరీపరమేశ్వరుల ఉత్సవ కమిటీ ప్రతినిధులు దోమరౌతు రామారావు,నల్లల దేముళ్లు,చవితిన కనకారావు, గుమ్మాల నాగేశ్వరరావు, జగన్ అభిమానులు బుద్ద సత్యనారాయణ, సూరిశెట్టి కన్నారావు, డాక్టర్ గుప్త, కాండ్రేగుల అప్పారావు(కెప్టెన్)మాజీ కౌన్సిలర్లు పీలా రాముడు, కేఎంనాయుడు, ఎన్వీ కృష్ణ, కాండ్రేగుల జగన్నాథరావు, బొడ్డేడ జగన్నాథరావు, కర్రి అప్పారావు, జీవీఎంసీ సిబ్బంది, కొలగార్లు,కళాశాల సంఘ ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, నాయూబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు, ఆటో కార్మిక సంఘం, రైల్వే కార్మిక సంఘం యూనియన్ ప్రతినిధులు జగన్‌ను ఆయన స్వగృహంలో కలిసి అభినందనలు తెలిపారు.అనంతరం పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు.

వాసవీ బాల విహార్‌లో.. పట్టణంలోని మల్లవరపువారి వీధిలో గల వాసవీ బాల విహార్‌లో న్యూఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూలు చైర్మన్ కేపీవీ రమణయ్య,కరస్పాండెంట్ పి.మురళీకృష్ణ కేకును కట్ చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు పోటీలను నిర్వహించి విజేతలకు చైర్మన్ రమణయ్య బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.శేషమ్మ, హెచ్ఎం వరలక్ష్మిదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డీవీఎన్ కళాశాలలో.. పట్టణంలోని డీవీఎన్ కళాశాలలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కోరిబిల్లి రమేష్, ఎస్.ధయామాధురి, ఎన్. నరసింహమూర్తి పాల్గొన్నారు.

అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త గుడివాడ అమర్‌నాథ్ నివాసం వద్దకు అనకాపల్లి పట్టణ వైసీపీ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

గోపాలపట్నంలో.. తెల్లవారుజాము 12 గంటల నుంచి యువత పెద్ద ఎత్తున ఒకరికి ఒకరు నూతన సంవత్సర శభాకాంక్షలు చెప్పుకున్నారు. ప్రభుత్వ విప్ విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పథకం శెట్టి గణబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నగరం నలుమూలల నుండి అభిమానులు కార్యకర్తలు తరలివచ్చి పూలదండలతో పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు పశ్చిమ నియోజక వర్గంలో ఉన్న ప్రభుత్వ అధికారులు పోలీసు అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. బెహరా ఇంట్లో సందడి. విశాఖ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెహరా భాస్కరరావు ఇంట్లో కార్యకర్తల సందడి చేశారు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు కార్యకర్తలు పోటీ పడ్డారు.

చురుగ్గా రామాలయ మండప నిర్మాణం



మాట్లాడుతున్న మాజీ సర్పంచులు ఈశ్వరరావు, శ్రీనివాసరావు

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల మండలంలో దిబ్బూరు గ్రామంలో రామాలయం మండపం నిర్మాణనికి మాడుగుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు ఐదు లక్షలు నిధులు మంజూరు చేయడంతో మంగళవారం ఉదయం నుంచి పనులు ప్రారంభమయ్యాయని ఎల్.పొన్నవోలు మాజీ సర్పంచులు ఏదిరి ఈశ్వరరావు, గండి పడాల శ్రీనివాసరావు తెలిపారు. మండప నిర్మాణ పనులకు సంబంధించి గ్రామస్తులు విరాళాలు అందించారని, ప్రస్తుతం నిర్మాణ పనులను ప్రారంభించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం అధ్యక్షులు ఏదిరి అప్పారావు, జోగాడ రాజు, గండి పడాల రమేష్, తాళంగి రామునాయుడు, జెట్టి గౌరినాయుడు, జెట్టి రాజు పాల్గొన్నారు.

డాక్టర్ కేకేవీఏ నారాయణకు శుభాకాంక్షలు



అనకాపల్లి, న్యూస్‌లీడర్: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా టీడీపీ పట్టణ అధ్యక్షులు డాక్టర్ కేకేవీఏ నారాయణరావుకు కళ్యాణి నర్సింగ్‌హోం మేడపైగల హాలులో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్‌చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నారాయణరావును టీడీపీ నాయకులు, అభిమానులు, పౌర్ణమి సేవా సంస్థ ప్రతినిధులు, ఆర్ఎంపీ వైద్యులు, పట్టణానికి చెందిన వివిధ సంఘాల ప్రతినిధులు పూలమాలలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెతకంశెట్టి ఆదికోటి, ఆళ్ల నాయుడు(అప్పర), కాండ్రేగుల రమణబాబు, ఆడారి శివాజీ, కళ్యాణి నర్సింగహోం సిబ్బంది పాల్గొన్నారు.



మంత్రి గంటాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ షిర్డిసాయిబాబా ఫోటోను చిత్రపటాన్ని బహూకరిస్తున్న ఎంపి ముత్తంశెట్టి, టీడీపీ రూరల్ అధ్యక్షులు, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, విశాఖ అర్బన్‌జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధ నాగజగదీష్, అనకాపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ తదితరులు.
–న్యూస్‌లీడర్, విశాఖపట్నం

డైట్‌లో నూతన సంవత్సర వేడుకలు



అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలోని డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో 2018 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ 2019 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ విద్యార్థుల కేరింతల మధ్య నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అడిషనల్ ఎస్.పి (క్రైమ్) పి. ఉమా మహేష్ విచ్చేసి కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు ఏ పోటీ పరీక్షలలోనైనా పాల్గొని ఉత్తీర్ణత చెంది ఉన్నత స్థానాలకు చేరుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి డి.యస్.పి. జి. ఎలియాసాగర్ గారు, అనకాపల్లి గవర్నమెంట్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ నిర్మల్‌కుమార్ ప్రియ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మంత్రి అయ్యన్నకు నూతన సంవత్సర శుభాకాంక్షలు




నర్సీపట్నం, న్యూస్‌లీడర్

నర్సీపట్నంలో మంగళవారం నూతన సంవత్స వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుకు పలువురు ప్రముఖులు, కౌన్సిలర్లు, అధికారులు, పాత్రికేయులు, ప్రజలు భారీ ఎత్తున ఉదయం నుంచి ఆయన నివాసం వద్దకు చేరుకొని పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ చైర్ పర్సన్ చింతకాయల అనిత, వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడులకు కూడా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో విశ్వేశ్వరరావుకు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వివి.రమణకు సిబ్బంది, తదితరులు న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.

ఇష్టపడి చదివితేనే విజయం

జిల్లా ఎస్పీ అట్టాడ బాపూజి



చింతపల్లి, న్యూస్‌లీడర్: గిరిజన విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే లక్ష్యాన్ని సాధించుకుంటారని జిల్లా ఎస్పీ అట్టాడ బాపూజి అన్నారు. మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో మంగళవారం విద్యార్థులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేకపోయినప్పటికీ కాని పట్టుదలతో చదువుకొని ఈ స్థితికి చేరుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఏఎస్పీ సంతోష్‌కుమార్, డిఎస్పీ అనిల్‌పులిపాటి, రాళ్లగెడ్డ డిఎస్పీ పాపారావు, ఏఆర్ డిఎస్పీ శాంతికుమార్, సిఐ చంద్రశేఖరావు, ఎస్‌బిఎక్స్ సిఐ వెంకట్రావు, ఆర్ఐ నాగేశ్వరరావు, చింతపల్లి, అన్నవరం ఎస్సైలు గణేష్,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మళ్ల విజయప్రసాద్‌కు అభినందనలు



శ్రీహరిపురం, న్యూస్‌లీడర్ : నూతన సంవత్సరం పురస్కారించుకోని వైకాపా నగర అధ్యక్షులు మళ్ల విజయపస్రాద్‌ను తన క్యాంపు కార్యాలయంలో పారిశ్రామిక ప్రాంతానికి చెందిన పలువురు పార్టీ నాయకులు, యూనియన్ నాయకలు అలాగే అభిమానులు అభినందనలతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపేందుకు మంగళవారం పోటెత్తారు. మళ్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపిన వారిలో జిల్లా ఐఎన్‌టీయూసీ నాయకులు నాగభూషణం, జిల్లా వైకాపా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్, నగర మహిళ నాయకురాలు మళ్ల ధనలత, 47వ వార్డు వైకాపా వార్డు అధ్యక్షులు పుర్రె సురేష్‌యాదవ్, నాయకులు ఎదురు సత్యనారాయణ, శారదా, తదితరులు పాల్గొన్నారు.


కొణతాల వెంకటరావుకు మహిళా ప్రతినిధుల శుభాకాంక్షలు



అనకాపల్లి, న్యూస్‌లీడర్: మహిళా స్వచ్ఛంద సంస్థ కార్యాలయము నందు నూతన సంవత్సర వేడు కలు నిర్వహించడం జరిగింది సంస్థ కార్యదర్శి కొణతాల వెంకటరావుకి సంఘ సభ్యులు పుష్పగుచ్చాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సంఘ సభ్యులు వినియోగించుకుని ఆర్థికంగా సమాజంలో ముందుకు వెళ్లడానికి సంఘం పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తుందని శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ పేద ప్రజల పట్ల అంకితభావంతో పేదరిక నిర్మూలన ఆశయంతో ప్రభుత్వ పథకాలను పేద కుటుంబాలకు అందే విధంగా కృషి చేస్తున్నారని అందరూ వినియోగించుకొని ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల్లో పాల్గొని సహాయ సహకారాలు అందించాలని కోరారు.

నూతన సంవత్సర వేడుకలలో యువకుడు దుర్మరణం

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: నూతన సంవత్సరాల వేడుకలలో సోమవారం రాత్రి తుమ్మపాల గ్రామానికి చెందిన తుమ్మపాలవీధికి చెందిన శివాల గణేష్ నాయుడు (26) మృతి చెందాడు. తుమ్మపాల నుంచి ఏలేరు కాలువ ప్రక్కన గల బొజ్జన్నకొండ రోడ్డులో బైకుపై శివాల గణేష్‌నాయుడు, మనోజ్‌నాయుడు ఇద్దరు వెళ్తుండగా అసంపూర్తిగా ఉన్న నిర్మాణ పనులు కావడంతో రోడ్డుకి అడ్డంగా ఇరిగేషన్ కాలువపై ఆర్అండ్‌బి శాఖ అసంపూర్తిగా ఉన్న కల్వర్టు వద్ద ఏవిధమైన హెచ్చరిక బోర్డులు పెట్టకుండా నేరుగా వదిలివేయడం వలన ఈ ప్రమాదం చోటు చేసుకుంది. శివాల గణేష్‌నాయుడు అక్కడికక్కడే మృతి చెందగా మనోజ్‌నాయుడుకు గాయాలయ్యాయి. చేతికి అందివచ్చిన శివాల గణేష్‌నాయుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. ఈ కేసును ట్రాఫిక్ పోలీసులు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



శివాల గణేష్ నాయుడు (ఫైల్‌ఫొటో)

2019 క్యాలెండర్ ఆవిష్కరణ



అచ్యుతాపురం, న్యూస్‌లీడర్ : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యా సమాఖ్య అచ్యుతాపురం మండల శాఖ 2019 సంవత్సరానికి సంబంధించి దైనందిని కాలమానిని శాసన మండలి సభ్యులు పప్పల చలపతిరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ విద్య బలోపేతానికి అత్యధికంగా నిధులు కేటాయించి పేద, వెనుకబడిన విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తున్నారు. ఉపాధ్యాయులంతా బాగా కష్టపడి సమాజాభివృద్ధికి తోడ్పడాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులుగా మన దేశం గర్వపడే విధముగా విద్యతో ముడిపడి ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష ప్రధానకార్యదర్శిలు వెంకటేశ్వరరావు మోటూరు త్రినాథ స్వామి సంఘనాయకులు రామేశ్వరరావు గాలి రమేష్ పట్నాల నాగేశ్వరరావు రామశర్మ మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాడుదాం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: స్టీల్ కార్మికుల సమస్యలైన వేతన ఒప్పందాలు, పెన్షన్, హెచ్. ఆర్. ఎ తదితర పరిష్కారం కోసం చేస్తున్న పోరాటమే జనవరి 8,9 సమ్మె అని దీనిని జయప్రదం చేయండని అఖిలభాగం సిఐటి యు నాయకులు యన్. రామారావు పిలుపునిచ్చారు. స్టీల్ సిఐటియు అధ్యక్షులు అయోధ్య రామ్ అధ్యక్షతన స్టీల్ సిఐటియు ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముందుగా నూతన సంవత్సరానికి స్వాగతం



పలుకుతూ కేకు కోసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యన్. రామారావు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో మరింత బాధ్యతా యుతంగా ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పోరాటాల) ద్వారా ప్రతిఘటించాలని ఆయన అన్నారు. మోదీ పాలనలో ప్రభుత్వ రంగాన్ని మరింతగా బలహీన పరుస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం కార్మికుల హక్కు అయిన వేతన ఒప్పందంపై ఇంతవరకు ఎలాంటి చర్చలు జరపకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి వై. టి. దాస్, స్టీల్ సిఐటియు నాయకులు సింహాచలం, బి. అప్పారావు, యు. (మస్వామి, టి. వి. కె. రాజ, నీలకంఠం, కె. వి. సత్యనారాయణ, ధీనబందు, డి. సత్యనారాయణ, కృష్ణ మూర్తి, కె. ఆనం, సీహెచ్. వెంకటరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా గెలిపించండి: ఆడారి కిషోర్

మాకవరపాలెం, న్యూస్‌లీడర్



మాట్లాడుతున్న కిశోర్‌కుమార్

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆడారి కిషోర్ కుమార్ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. త్వరలో జరగనున్న శాసన మండలి ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరుతూ ఎన్నికయ్యాక చేపట్టబోయే పథకాలను వంద రూపాయల స్టాంప్ పేపర్ పై హామీలు ముద్రించి ఓటర్లకు పంపిణీ చేస్తున్నారు. తాను ఎన్నికైతే ఆయా పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తానని బాండ్‌పేపర్ మీద హామీ ఇస్తున్నట్టు పేర్కొన్నారు. ఎమ్మెల్సీగా ఎన్నికైతే ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఉమ్మడి సర్వీసు రూల్ అమలు జరిగే విధంగా ప్రయత్నిస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ లో ప్రభుత్వ పిఇటిల పదోన్నతికి ఆమోద ముద్ర వేసే విధంగా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ఉపాధ్యాయ భవనాలు నిర్మిస్తామని వారంలో ఐదు రోజులు పనిదినాలు అమలు చేస్తానని పేర్కొన్నారు.

మృణాల్‌సేన్ మృతికి సంతాపం


అనకాపల్లి, న్యూస్‌లీడర్: భారతీయ సినిమాకు దిశానిర్దేశం చేసిన మృణాల్‌సేన్ మృతికి అనకాపల్లి ఫిల్మి సొసైటీ తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపింది. పలు సామాజిక అంశాలను సినిమాలుగా మలచి ప్రపంచం ముందు ఉంచినవాడు మృణాల్ సేన్‌ను అని పీఎస్ అజయ్‌కుమార్ తెలిపారు. సత్యజిత్‌రే, రిత్వికే ఘటక్, శ్యామ్‌బెనగళ్, మృణాల్‌సేన్ వంటి దర్శకులు భారతీయ సినిమాను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. త్వరలోని మృణాల్‌సేన్ సినిమాలను అనకాపల్లి ఫిల్మ్ సొసైటీ పట్టణ ప్రజలకు చూపించనుందని అజయ్‌కుమార్, సొసైటీ గౌరవ అధ్యక్షులు తమ్మన సుబ్బారావు. అధ్యక్షులు సి.శివయ్య తెలిపారు.

6న తూర్పుకాపు సంక్షేమ సంఘం వన భోజనాలు

మాడుగుల, న్యూస్‌లీడర్:


ఈ నెల 6తేదీన తూర్పుకాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వన భోజనాల కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని కాపు సంఘ నాయకులు పుప్పాల అప్పలరాజు, దంగేటి సూర్యారావు, భీముని జగన్నాథరావు, బసవ పరమేశ్, రొబ్బా మహేష్ తెలిపారు. ఈ వన భోజనాల కార్యక్రమానికి సుమారు మూడువేల మంది కుటుంబ సభ్యులతో హాజరవుతున్నారని చెప్పారు. విశాఖ జిల్లాకు చెందిన తూర్పుకాపు సంక్షేమ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ వన భోజనాల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

సీతారాంకు శుభాకాంక్షల వెల్లువ



అనకాపల్లి, న్యూస్‌లీడర్: నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం జనసేనపార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాంకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఉదయం నుంచి జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఎస్ఆర్‌బీ పరిశ్రమ సిబ్బంది సీతారాం స్వగృహానికి చేరుకొని పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీతారాం పార్టీ కార్యాలయానికి చేరుకొని పార్టీ శ్రేణులతో కలిసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ముఖ్యంగా రైతులకు చేయూతనిచ్చేలా ప్రభ్వుం సరికొత్త పథకాలు అమలు చేయాలని కోరారు. కొత్త సంవత్సరంలో రాష్ట్రానికి కాబోయే కొత్త ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అని, ఈ మేరకు జనసైనికులు విరామం లేకుండా శ్రమించాలని పిలుపునిచ్చారు.

మాడుగుల ఎస్ఐకు నగదు బహుమతి



మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల ఎస్ఐ రాజాన ధనుంజయ్‌కు జిల్లా ఎస్పీ ఆట్టాడ బాబూజీ స్ఫూర్తి రివార్డు, పదివేల నగదు, ఒక మెమోంటోను అందించారు. మండలలోని పలు రకాలకు సంబంధించి 52కేసులు, ఇసుక అక్రమ రవాణా, పేకాటలు విషయాలలో చురుగ్గా వ్యవహరించి అసాంఘిక కార్యకలాపాల పట్ల ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు తనిఖీ నిర్వహించడం ద్వారా పోలీసు ఉన్నత అధికారుల వద్ద గుర్తింపు పొందారు. దీంతో జిల్లా ఎస్పీ అట్టాడ బాబూజీ రాజాన ధనుంజయ్‌కు పదివేల రూపాయల నగదుతో పాటు మెమోంటోను బహుమతిగా అందించారు.

సంచలన వార్తాపత్రిక లీడర్ ఉత్తరాంధ్ర జోన్

టేకు చెట్లను పరిశీలించిన అటవీ అధికారులు

పాచిపెంట,న్యూస్‌లీడర్ పాచిపెంట మండలంలోని పి.కోనవలస జాతీయ రహదారికి సమీపంలో సాలూరు శ్రీసీతారామాస్వామి ఆలయానికి చెందిన భూముల్లో నరికివేసిన టేకు చెట్ల దుంగలను సాలూరు అటవీశాఖ రేంజర్ అమ్మన్న నాయుడు, సిబ్బందితో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఆయన అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పాచిపెంట ఎస్ఐ ఏ.సన్యాసినాయుడు రాత పూర్వక సమాచారం మేరకు దుంగలను పరిశీలించినట్లు తెలిపారు. చెట్ల వయస్సు, పరిమాణం తదితర అంశాలను నిర్ధారించి పాచిపెంట పోలీసుశాఖకు తెలియజేస్తామని తెలిపారు.

విశాఖపట్నం | బుధవారం 2-1-2019

జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సుజయ్



విజయనగరం, న్యూస్‌లీడర్ : రాష్ట్ర భూగర్భ గనులు శాఖామాత్యులు ఆర్.వి. సుజయ్ క అష్ణ రంగారావు రాష్ట్ర వాసులకు, విజయనగరం జిల్లా ప్రజలకు 2019 నూతన శుభాకాంక్షలు తెలిపారు. 2019 ఘనంగా స్వాగతం పలుకుతూ ఈ ఏడాది అంతా శుభాలు కలగాలని ఆకాంక్షించారు. రాష్ట్రము జలకలతో, పచ్చని పం టలతో సుభిక్షంగా ఉండాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు సారధ్యంలో అభివ అద్ధి బాటలో పయనించాలని ఆశిస్తున్నానని తెలిపారు. కేంద్రం ఏ మాత్రం సహకరించకపోయినా, కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నా, తన అపార అనుభవంతో రాష్ట్రంలో అందరికీ సంక్షేమం, అభివ అద్ధి కల్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కలలు 2019లో సాకారం కావాలని తెలిపారు. 2019 నూతన సంవత్సరం అత్యంత ప్రాముఖ్య మైనదిగా భావిస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన రాష్ట్ర జీవనాడి పోలవరం అందుబాటులోకి వచ్చే ఏడాది 2019 అని తెలిపారు.

ఘనంగా మార్గశిర మహోత్సవాలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : శ్రీశ్రీ కన కమహాలక్ష్మి అమ్మవారి దేవస్థాన లో మార్గశిర మాసోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపధ్యంలో అమ్మవారికి ప్రతిరోజు చక్రన వర్నార్చన, లక్ష్మీ హోమం, వేదపారా యణ, సప్తశతి పారాయణ, మహావి ద్యా పారాయణ ఘనంగా నిర్వహిస్తు న్నారు. అలాగే అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి భక్తులకు దర్శనం కల్గిస్తున్నారు. దీనిలో భాగంగా అష్టల క్ష్మీ, గజలక్ష్మీ, సంతానలక్ష్మీ అవతారాల్లో అలంకరిం చారు. మాసోత్స వాలసందర్భంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆలరింపజేస్తున్నాయి. దీనిలో భాగంగా డి అరుణ, లలిత కళావాణి ఆల పించిన అన్నమాచార్య కీర్తనలు భక్తులకు వీనులవిందుచేసాయి. అమ్మ వారిని దర్శించుకోవడానికి తరలివస్తున్న భక్తులకు దేవస్థానం సిబ్బంది అన్నప్రసాద వితరణ గావిస్తున్నారు. అమ్మవారి మాలధారణ గావించిన భక్తులకోసం పూర్ణాహుతి ఏర్పాటుచేస్తున్నారు అలాగే గురువారం అమ్మ వారికి సహస్ర ఘటాభిషేకం, ఆఖరి గురువారం సందర్భంగా అమ్మ వారిని దర్శించుకోవడానికి భక్తులుఅధిక సంఖ్యలో తరలివస్తారు కాబట్టి ప్రోటో కాల్ ప్రకారం విఐపీ, వీవీఐపీ భక్తుల దర్శనాన్ని ఉదయం 6 నుంచి 9.30వరకు అనుమతిస్తామని ఆలయ ఈవో ెమాధవి తెలియజేసారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న వెలగపూడి రామకృష్ణ బాబు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నగర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు బైరెడ్డి పోతన్న రెడ్డి అధ్వర్యంలో కాలెండర్లు విశాఖ తూర్పు నియోజకవర్గం శాశనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు చేతుల మీదుగా ఆవిష్కరణ చేసారు, పోలమాంబ స్టార్ టీవీ నెట్‌వర్క కాలెండర్లు అందరికి పంచిపెట్టారు, ఈ కార్యక్రమంలో మల్ల అప్పలరాజు, కాళ్ళ శంకర్, చినిపిల్లి నరేంద్ర , బైరెడ్డి గోవింద, పి. వాసు , ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిని విజయవంతం చేయండి

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : జనవరి 2వ తేదీ నుండి జరగబోయే 6వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని మండలంలో విజయవంతం చేయాలని స్థానిక ఎంపిడిఓ ఎం.రేణుక అదికారులకు, ప్రజాప్రతినిదులను కోరారు. ఈ మేరకు జన్మభూమి కార్యక్రమం షెడ్యూలును విడుదల చేసారు. 2వ తేదీన కొత్తపల్లి, సరియాపల్లి, రామేశ్వరం, చిన్నసాన గ్రామ పంచాయితీలలో, 3న తిలారు, చినబమ్మిడి, కురుడు, రేగులపాడులలో, 4న తాటిపర్తి, నీలంపేట, జర్జంగి, దుప్పిలపాడులలో, 6న పట్టుపురం, కస్తూరిపాడు, మసాహెబుపేట, కిష్టుపురంలలో, 6న చీపుర్లపాడు, విశ్వనాదపురంలలో, 7న జియ్యన్నపేట, దంత, ఎలమంచిలి, తర్లిపేట లలో, 8న వాంద్రాడ, నారాయణవలస, కొత్తపేట, సౌడాంలలో, 9న శ్రీజగన్నాదపురం, సరియాబొడ్డపాడు, అక్కయ్యవలస, కన్నేవలసలలో, 10 నిమ్మాడ, చిట్టేవలస, పెద్దబమ్మిడి, ఎత్తురాళ్లపాడులలో, 11న కోటబొమ్మాళి, లఖందిడ్డి, హరిశ్చంద్రపురం, గంగరాం పంచాయితీలలో జన్మభూమి గ్రామసభలు జరుగుతాయన్నారు. ఎంపిడిఓ, తహాశీల్దారులు రెండు బృందాలుగా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని ఆమె తెలిపారు.

విశ్వశాంతి కోసం సంకీర్తనలు



నృత్యాలు చేస్తున్న భక్తులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ హరే కృష్ణ మూమెంట్ ఆద్వర్యంలో బీచ్ రోడ్డులోని శ్రీమాన్ తాల్లపాక అన్నమాచార్యుల విగ్రహం వద్ద విశ్వశాంతి కోరుకుంటూ శుభారంభం కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 6. గంటలు నుంచి అర్ధరాత్రి 12 గంటలు వరకు సంకీర్తన , శ్రీ చైతన్య మహా ప్రభు, నిత్యానంద మహా ప్రభులకు హారతి , విద్యార్ధులచే నాటక ప్రదర్శన నిర్వహించారు అనంతరం భక్తదాస భక్తులకు ప్రవచనాలు ఉపదేశించారు .ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతు, ఇటు వంటి నగర సంకీర్తనలు నిర్వహించుట ద్వారా యువకులలో ఆధ్యాత్మిక భావం పెంపొందించుట ద్వారా ప్రశాంతత పొందగలరని తెలియజేసినారు. ఈ సంకీర్తన కార్యక్రమములో 200 మందికిపైగా భక్తులు పాల్గొన్నారు.

3తో ముగియనున్న డ్వాక్రా బజార్ ప్రదర్శన

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానం వేదికగా నిర్వహిస్తున్న అఖిల భారత డ్వాక్రా బజార్‌కు విశాఖ ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. జనవరి 3వ తేదీలో డ్వాక్రా బజార్ ముగియనుంది. దీనితో సందర్శకుల తాకిడి పెరిగింది. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వస్తువులను కొనుగోలు చేయడానికి నగరవాసులు ఆసక్తి చూపుతున్నారు. గత కొన్ని రోజులుగా ప్రదర్శనకు సందర్శకుల తాకిడి పెరిగింది. స్వయం సహాయక బృందాల సభ్యులు తయారు చేసిన వస్తువులు, ఉత్పత్తుల విక్రయాలు ఆశాజనకంగా ఉండటంతో వారం హర్షం వ్యక్తం చేస్తున్నారు. హర్యానా, తెలంగాణాకు చెందిన లెదర్ బ్యాగులు, జూట్ బ్యాగులు, జార్ఖండ్ దుస్తులు, చిత్తూరుకు చెందిన వేపచెక్క బొమ్మలు, కేరళ కొబ్బరి నూనెలు, అరటి చిప్స్, హల్వా, సుగంధ ద్రవ్యాలు, మహారాష్ట్ర నుంచి తెచ్చిన మహిళల దుస్తులు, కాశ్మీర్ చీరలు, షాల్స్, డ్రస్ మెటీరియల్స్, ఉత్తరప్రదేశ్ చొక్కాలు, ఒరిస్సా లేస్ కళారూపాలు, మేఘాలయ చొక్కాలు, కుర్తాలు, మధ్యప్రదేశ్ చిత్రకారుని వాటర్ పెయింటింగ్స్, ఛత్తీస్‌ఘడ్ బొమ్మలు, చెక్కవస్తువులు, వెస్ట్ బెంగాల్ కళాకారుల కాగితం పుష్పాలు, అస్సాం కాటన్, సిల్క్ చీరలు, డిల్లీ ఆభరణాలు, ఒరిస్సా కర్రవస్తువులు, కళారూపాలు , కేరళ వెదురు రూపాలు, అస్సాం వెదురు వస్తువులు, గోల్డెన్‌గ్రాస్‌తో చేసిన వస్తువులు, ఉడెన్ గ్రాస్‌తో తయారు చేసిన వస్తువులు, గడ్డితో తయారు చేసిన పర్సులు తమ ప్రత్యేకతను నిలుపుకుంటున్నాయి.



సందర్శకులతో కిక్కిరిసిన డ్వాక్రా బజార్

నిబద్ధతతో పనిచేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

వీఎంఆర్డీఏ కమిషనర్ బసంత్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ బసంత్ కుమార్

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : నిబద్ధత తో పనిచేసే వారికి ఎల్లపుడూ గుర్తింపు ఉంటుందని, రిటైర్ అయిన తర్వాత కూడా సంస్థ పరంగా వారికి సహకారం ఉంటుందని వీఎంఆర్డీఏ కమిషనర్ బసంత్ కుమార్ అన్నారు. వీఎంఆర్డీఏ కార్యాలయంలో సహాయ ప్రణాళికా అధికారిగా పని చేసి రిటైర్ అయిన ఏం.వీ.ఎస్ రెడ్డి , కార్యాలయ సహాయకులుగా పనిచేసి అక్టోబర్ నెలలో రిటైర్ అయిన ఎస్. శంకరరావుల సేవలను కొని యాడుతూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ బసం త్ కుమార్ మాట్లాడుతూ ఏం.వీ.ఎస్ రెడ్డి నిబద్ధతతో పనిచేశారని, అయి తే కొంత కాలం అనారోగ్యతో బాధపడ్డారని తెలుసుకుని ఉద్యోగంతో పాటు ఆరోగ్యాన్ని కూడా చూసుకోవాలని హితవు పలికారు. విశ్రాంత ఉద్యోగుల అనుభవాలను, సేవలను వారి సమ్మతి ఉంటే అవసరమైనపుడు వినియో గించుకుంటామని తెలిపారు. ఇటీవల నిర్వహించిన విశాఖ ఉత్సవాల్లో అధి కారులు, సిబ్బంది కష్టపడి పనిచేసి విజయవంతం గావించారని కమిష నర్ బసంత్ కుమార్ అభినందించారు. ప్రతి ఒక్కరూ వారి విధులను శ్రద్ధ తో చేసి వీఎంఆర్డీఏ గౌరవాన్ని పెంచారని అన్నారు. కేక్‌కట్ చేసి సిబ్బం దికి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. 2018లో పనిచేసిన దాని కంటేరెట్టింపు ఉత్సాహంతో కొత్తసంవత్సరంలో పనిచేయాలని కోరారు.

నూతన సాంకేతికతో వైద్యం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : వైద్య వృత్తిలో విశేషానుభవం కల్గిన నారాయణ హెల్త్ ఫౌండర్ ఛైర్మన్ డాక్టర్ దేవి శెట్టి మదిలో ఎన్నో సంవత్సరాలుగా సమాధానాలు లేని ప్రశ్నలు మదిలో మెదిలాయి. ప్రజలకు వైద్య సదుపాయం అందిస్తున్న వ్యక్తిగా ప్రతి ఒక్కరి రోగిలో మనిషినిచూడాలి.. బాధని, కష్టాన్ని చూడాలి. అప్పుడే సరైన వైద్యం అందుతుంది. డాక్టర్ల శక్తిసామర్ధ్యాలకు ఇటువంటి కత్తిమీద సాము లాంటిదన్నారు. వైద్యవిధానంలో కొన్ని లోపాలున్నాయని, రోగనిర్ధారణ, చికిత్స కంటే ముందు ఎంత ఖర్చుఅవుతుందోననే బెంగే ఎక్కువగా రోగుల్లో కనిపిస్తోందన్నారు. డాక్టర్ విశేష సేవలుఅందించిన డాక్టర్‌దేవిశెట్టిని ప్రభుత్వం పద్మశ్రీ, పద్మవిభూషణ్ లతో సత్కరించింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యంపై పెట్టే ఖర్చు బాగా తగ్గించినపుడే అందరికి వైద్యం అందుతుందని అభిప్రాయపడ్డారు. నారాయణ హెల్త్ గ్రూప్ మల్టీ స్పెషాల్టీ ఆసుపత్రులు బెంగుళూరులో 2000లో ఏర్పాటుచేశారు. ఎవరైనా రోగి సర్జరీకి వస్తే ఎంత ఖర్చుఅవుతుందో ముందేచేప్పే విధానం అలవాటుచేశారు. దానికనుగుణంగా ఆడబ్బు సమకూర్చుకునేవీలుంటుందని అభిప్రాయపడ్డారు. ప్రతి ఆసుపత్రినుంచి ఆపరేషనల్ ఫైనాన్షియల్ డేటా తెప్పించుకుని క్షుణ్ణంగా పరిశీలించడమే కాదు. ప్రతిసర్జరీ, క్లినిక్ రికార్డులు, సర్జరీచేసే డాక్టర్లవివరాలన్నీ ఒకేచోట పొందుపరుస్తున్నారన్నారు. గతంలో ప్రతి ఆసుపత్రిలో ఉన్నసమాచారాన్ని మాన్యువల్‌గా రూపొందించినట్టు బిజినెస్ అనలిటిక్స్ హెడ్, వైస్‌ప్రెసిడెంట్ వివేక్‌రాజగోపాల్ అన్నారు. ప్రపంచంలో 80 శాతం మంది ప్రజలకు నమ్మకమైన, నాణ్యమైన వైద్యం అందడం లేదు. నాధ్యేయం లక్ష్యం ఒక్కటే ప్రపంచంలో ఉన్న ప్రతిఒక్కరూ. హైటెక్ హెల్త్‌కేర్‌ని పొందాలి. వైద్యరంగంలో టెక్నాలజీ తో వస్తున్న మార్పుల్ని ప్రతిఒక్కరు అందిపుచ్చుకోవాలన్నారు.

రాష్ట్రాన్ని రక్షించుకుందాం : స్వాతి కృష్ణారెడ్డి



నిరసన ర్యాలీలో పాల్గొన్న మేడపాటి కృష్ణారెడ్డి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : కేంద్రానికి నిరసనలతో మన అభిమతం తెలుపుతూ ఏపీ రాష్ట్రానికి చట్టబద్ధంగా రావాల్సిన రైల్వేజోన్, ప్రత్యేకహోదా సాధించుకుందామని టీడీపీ నాయకుడు మేడపాటి కృష్ణారెడ్డి అన్నారు. ఉత్తర నియోజకవర్గం 15వ వార్డు శాంతినగర్‌లో ఎన్టీఆర్ విగ్రహం నుండి ర్యాలీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేకహోదా ఉన్న రాష్ట్రాలకు కేంద్రం ఆర్థిక సాయాన్ని గ్రాంట్ల రూపంలో అందిస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలకు 90 శాతం నిధులు ఇవ్వడం ద్వారా, పరిశ్రమల ఏర్పాటుకు రాయితీలు, ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. 5వ ప్రణాళికా సంఘం సూచనల మేరకు మూడు రాష్ట్రాలకు హోదా కల్పిస్తూ ప్రత్యేక హోదా ప్రారంభంకాగా, 2010లో చివరిగా ఉత్తరాఖండ్‌తో కలుపుకుని 11 రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఉందన్నారు. 2014లో ఏపీని విభజించి తెలంగాణ ఏర్పాటుచేసినపుడు అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ విభజన తర్వాత 13 జిల్లాలతో ఏర్పడిన ఏపీకి ఆర్థిక సహాయకరంగా ఉండేందుకు 5 సంవత్సరాలపాటు ప్రత్యేకహోదా ఇస్తామన్నారని చెప్పారు. ప్రత్యేక హోదా, రైల్వే జోన్‌వల్ల నిరుద్యోగ సమస్య పెద్ద ఎత్తున నివారించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు కొట్ర కన్నారావు, కార్యదర్శి ఎరపిల్లి అప్పారావు, పార్టీనాయకులు కాశీరత్నం, ఈతలపాక సుజాత, సంస్థ పీఆర్వో శ్రీనివాస చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

విమానాశ్రయానికి సింహాద్రి అప్పన్నగా నామకరణం చేయాలి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సింహాద్రి అప్పన్న విమానాశ్రయంగా నామకరణం చేయాలని సింహాద్రిఅప్పన్న ప్రచార సమాఖ్య డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. సోము వీర్రాజు మాట్లాడుతూ ఈ విషయాన్ని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ప్రతిపక్షనేత జగన్మోహన్‌రెడ్డికి, ప్రధాని మోడీకి తెలియజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రచారకమిటీ కార్యనిర్వహణాధికారి సనపల నారాయణస్వామి, విసునంద, కళాశాల యాజమాన్యం బిఆర్‌కె ప్రసాద్, కళాశాల హెచ్‌ఓడీ సత్తిబాబు, ప్రచారకమిటీ సమాఖ్య బి షణ్ముఖరావు, సింహాద్రి, ఎస్ రామన్న, సిహెచ్ కళ్యాణ్‌కుమార్, పి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సరం సందర్భంగా66వ వార్డు చంద్రానగర్ పరదేశమ్మ గుడివద్ద పెన్షనర్లకు పండ్లు పంపిణీ చేస్తున్న దాడి వెంకటరమేష్ చిత్రంలో బి.విజయ్, బి.చిన్నారావు, బాబూరావు,వెంకటరావు తదితరులు పాల్గొన్నారు . న్యూస్‌లీడర్, విశాఖపట్నం

సమ్మెను విజయవంతం చేయండి



సిడిపిఓకు సమ్మె నోటీసును అందజేస్తున్న దృశ్యం

కోటబొమ్మాళి, న్యూస్ లీడర్ : జనవరి 8, 9 తేదీల్లో దేశ వ్యాప్తంగా అంగన్వా డీల సమ స్యలను పరిష్కరించా లని కోరుతూ చేస్తున్న సమ్మెను విజయవం తం చేయాలని సిఐటి యు అంగన్వాడీ జిల్లా ఉపాధ్యక్షురాలు డి.సుదర్శన అన్నారు. ఈ మేరకు స్థానిక సిడిపిఓ కార్యాలయానికి సమ్మె నోటీసును అందజేసారు. కనీస వేతనం రూ.18వేలు అమలు చే యాలని, పెన్షన్, పిఎఫ్ సౌక ర్యం కల్పించాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవలే అంగన్వాడీలకు పెంచిన గౌరవ వేతనాన్ని అమ లుచేయాలని, ఐసిడిఎస్‌కు నిదులు పెంచి ప్రభుత్వమే దీనిని నిర్వ హించాలని ఐసిడిఎస్‌లో నగదు బదిలీ, పుడ్ ప్యాకట్లు సరఫరా, ప్రైవే టీకరణ విదానాలను అపాలంటూ చేస్తున్న ఈ సమ్మెను విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు. ఆమె వెంట కార్యకర్తలు ఉన్నారు.

రిమ్స్ సెక్యూరిటీ గార్డులకు వేతనాలు చెల్లించాలి




పాదయాత్ర చేస్తూ వస్తున్న రిమ్స్ కార్మికులు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : శ్రీకాకుళం రిమ్స్ హాస్పిటల్‌లో పనిచేస్తున్న 95 మంది సెక్యూరిటీ గార్డులకు 2016 జూలై నుండి చెల్సించాల్సిన వేతనాలు చెల్లించేలా చూడాలని రిమ్స్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ప్రతినిదులు గణేష్, డి.సింహాచలం, టి.రామారావు తదితరులు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు ఒక వినతి పత్రాన్ని అందజేసారు. ఈ మేరకు వారంతా శ్రీకాకుళం రిమ్స్ నుండి పాదయాత్రగా బయలుదేరి మంత్రి కార్యాలయానికి చేరుకోని తమ సమస్యలను ఏకరువు పెట్టుకున్నారు. తామంతా జైబాలాజీ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రవేట్ లిమెటెట్, తిరుపతి వారి ఆద్వర్యంలో పనిచేస్తున్నామని 2016 నుండి 2018 వరకు సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం, కార్మికుల పిఎఫ్, ఇఎస్ఐ ఖతాల్లో సక్రమంగా జమచేయకపోవడం, యూనిఫాం, బూట్లు, బెల్టు, టార్చ్, స్టిక్స్ వంటి సామాగ్రి అందజేయలేదని దీనిపై పలు మార్లు వినతులు, ధశలవారీ అందోళనలు నిర్వహించడంతో రిమ్స్ డైరెక్టర్ సమ క్షంలో జరిగిన వేతన ఒప్పందం సైతం నేటి వరకు అమలుచేయకుండా ఉల్లఘించడం జరిగిందన్నారు. గత్యంతరం లేక డిసెంబరు 12 వతేదీ నుండి నిరవదిక సమ్మెకు వెళ్లామని ఇప్పటికైనా తమరు స్పందించి తమకు రిమ్స్ అభివృద్ధి నిదులు నుండి వేతనాలు చెల్లించేలా చూడాలని వారు మంత్రికి కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ అక్కడి నుండే సంబందిత కాంట్రాక్టు యాజమాన్యానికి పోనులో మాట్లాడి 2న తమ కార్యాలయానికి రావాలని కార్మికులతో చర్చించి సమస్య పరిష్కరించుకోవాలని కాంట్రా క్టరుకు సూచించారు.

నిరుపయోగంగా సామూహిక మరుగుదొడ్లు

బొబ్బిలి,న్యూస్‌లీడర్: ప్రతిఇంటికీ మరుగుదొడ్డి నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది. స్థలాలు లేనివారిని గుర్తించి అక్కడ సామూహికంగా నిర్మించారు. వీటి నిర్మాణాలు గుత్తేదారులకు అప్పగించారు. ఒక్కొక్క దానికి రూ.6 లక్షలు మంజూరు చేశారు. ఆరు నెలలు గడిచినా ఇంతవరకు బిల్లులు చెల్లించలేదు. దీంతో వారు గ్రామస్థులకు అప్పగించకుండా తాళాలు వేసేశారు. జిల్లాలో సుమారు 103 సామూహిక మరుగుదొడ్లు నిర్మించారు. అవన్నీ ప్రస్తుతం తాళాలు వేసి ఉన్నాయి. ఎస్‌డీపీ నిధులతో వీటిని మంజూరు చేశారు. ఆ నిధులు వెనక్కి వెళ్లిపోవడంతో చెల్లింపులు నిలిచిపోయాయి. జిల్లా అధికారులకు, గనులు, భూగర్భశాఖా మంత్రి సుజయ్‌క ృష్ణరంగారావు దృష్టికి గుత్తేదారులు తీసుకువెళ్లినా ఫలితం లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ప్రస్తుతం వాడకుండా వదిలేయడంతో చుట్టూ తుప్పలు మొలిచి నిరుపయోగంగా ఉండిపోయాయి. బొబ్బిలి నియోజకవర్గంలో పది సామూహిక మరుగుదొడ్లు నిర్మించారు. అవన్నీ అలాగే ఉండిపోయాయి. కేంద్ర ప్రభు త్వం నుంచి రూ.2 లక్షల చొప్పున మంజూరు చేసినట్లు పత్రాలు వచ్చాయి. అవికూడా చెల్లింపులు జరగలేదు. జిల్లా అధికారుల పరిధిలో ఉన్నాయని మేమేమీ చేయలేమని బొబ్బిలి డీఈ పీఎంకే రెడ్డి తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలంటూ మంత్రికి వినతి



మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న ఉపాది హామీ సిబ్బంది

కోటబొమ్మాళి,న్యూస్‌లీడర్ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకంలో పనిచేస్తున్న ఎపిఓ, ఇసి, టిఏ, సిఓల న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వారంతా రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు వినతి పత్రాన్ని అందజేసారు. ఈ మేరకు వారు మంత్రి క్యాంపుకార్యాలయంలో వారంతా కలిసి 2019 జనవరి 2వ తేదీ నుండి రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మో చేస్తున్నామని వారు మంత్రికి తెలిపారు. ఉపాదిహామీ పదకంలో పనిచేస్తున్న తమను పిక్స్‌డై టెన్యూర్ ఎంప్లాయిస్‌గా పనిచేస్తున్న తమకు రెగ్యులర్ ఉద్యోగులుగా పరిగణించి ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కల్పిస్తూ సీనియారిటీ ప్రాతిపదికన 2015 పిఆర్‌సి అనుసరించి క్యాడర్ పిక్సేషన్ చేసి జీతాలు పెంచాలని డిమాండు చేసారు. దీనిపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందిస్తూ సంబంధిత మంత్రిని, అదికారులను కలిసి పరిశీలిస్తానని హామీఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో కోటబొమ్మాళి, టెక్కలి, సంతబొమ్మాళి, నందిగాం ఎపిఓలు జి.హరిప్రసాదు, యుగంధరు, అరుణ్‌కూమారు, ఇసిలు టి.రాంబాబు, జి.రాము, టిఏలు, సిఓలు ఉన్నారు.

ఎలగెలగా..!!

అజ్జూ..గులాబీ




మాజీఎంపీ, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ కాంగ్రెస్ పార్టీని వీడబోతున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచే అజారుద్దీన్ లోక్‌సభకు ఎంపికైన విషయం విదితమే. అత్యంత వ్యూహాత్మకంగా అప్పట్లో అజారుద్దీన్‌ని కాంగ్రెస్ పార్టీ 'అక్కున' చేర్చుకుంది. కాంగ్రెస్‌లోకి అజారుద్దీన్ వెళ్ళడం వెనుక పెద్ద కథే నడిచింది. క్రికెట్‌లో అత్యున్నత శిఖరాల్ని అందుకున్న అజారుద్దీన్, మ్యాచ్ ఫిక్సింగ్ కేసుతో అదఃపాతాళానికి తన ఇమేజ్‌ని పడేసుకున్నట్లయ్యింది. ఆ తర్వాత క్రికెట్‌కి దూరమైన అజారుద్దీన్, కాంగ్రెస్ పార్టీ పుణ్యమా అని తిరిగి లైమ్‌లైట్‌లోకి వచ్చారు. ఇక, మొన్నటి తెలంగాణ ఎన్నికల్లో అజారుద్దీన్‌కి కాంగ్రెస్ అధిష్టానం ప్రాధాన్యతను ఇచ్చినట్టే ఇచ్చి, అవమానాలకు గురిచేసింది. ఈ క్రమంలో అజారుద్దీన్ తీవ్ర అసహనానికి గురయ్యారు కూడా. ఆ తర్వాత ఎలాగోలా ఆయన కాంగ్రెస్‌లో సర్దుకుపోయారుగానీ, ఎన్నికల ఫలితాలు వచ్చాక మాత్రం 'కాంగ్రెస్‌లో ఇక కొనసాగడం దండగ' అనే నిర్ణయానికి వచ్చేశారట. అదే సమయంలో, సాక్షాత్తూ తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్, అజారుద్దీన్‌తో సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తోంది. మొత్తమ్మీద, అజారుద్దీన్ కాంగ్రెస్ పార్టీని వీడటం దాదాపుగా ఖాయంగానే కన్పిస్తోంది. అతి త్వరలో ఆయన టీఆర్ఎస్‌లో చేరబోతున్నారని టీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. భారీ బహిరంగ సభ ద్వారా అజారుద్దీన్‌ని టీఆర్ఎస్‌లో చేర్చుకోవాలని 'గులాబీ బాస్' భావిస్తున్నారట. కేటీఆర్ రేపో మాపో, అజారుద్దీన్‌ని కలిసి టీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తారనే ప్రచారం జరుగుతోంది.

పొత్తులపై ఆశ



తెలుగుదేశం పార్టీతో ఏపీలో కూడా పొత్తు పెట్టుకోవాలని తమ పార్టీ అధిష్టానం నిర్ణయించిందని.. ఈ విషయంలో అధిష్టానం తీరు బాగుందని అంటున్నాడు.. కర్నూలు మాజీ ఎంపీ కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి. కర్నూలుజిల్లా ఆత్మకూరులో తన అనుచరులతో జరిగిన సమావేశంలో కోట్ల ఈ వ్యాఖ్యలు చేసినట్టుగా తెలుస్తోంది. ఏపీలో తెలుగుదేశం పార్టీ- కాంగ్రెస్ ల పొత్తు ఉంటుందా అనేది ఇంకా ప్రశ్నార్థకంగానే ఉంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీల పొత్తును ప్రజలు నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. మహాకూటమి అంటూ వెళ్లిన వీళ్లను ప్రజలు చిత్తుగా ఓడించారు. దశాబ్దాల రాజకీయ వైరుధ్యాలు కలిగిన ఈ పార్టీల కలయికను ఈ పార్టీల సిసలైన అభిమానులే మెచ్చలేదు. తెలంగాణలో కలిసి పోటీచేసి.. కాంగ్రెస్, టీడీపీలు తమ పరువును జాయింటుగా పోగొట్టుకున్నాయి. ఇలాంటి నేపథ్యంలో.. ఏపీలో కాంగ్రెస్ తో పొత్తు విషయంలో చంద్రబాబు ఆలోచనలో పడ్డట్టుగా ఉన్నాడు. అయితే కాంగ్రెస్ అధిష్టానం గతంలోనే చంద్రబాబుతో ఒప్పందం చేసుకుందని, తెలంగాణలో కాంగ్రెస్ వాళ్లు టీడీపీకి ఇచ్చిన సీట్లకు రెట్టింపు స్థాయి సీట్లను ఏపీలో టీడీపీవాళ్లు కాంగ్రెస్ కు ఇవ్వాలనే ఒప్పందం కుదిరిందనే మాట వినిపిస్తోంది. ఇలాంటి నేపథ్యంలో పొత్తు ఖరారు అయినట్టేనని కోట్ల అంటున్నాడు. వచ్చే ఎన్నికల్లో కోట్ల మళ్లీ కర్నూలు నుంచి ఎంపీగా పోటీచేసే ప్రయత్నంలో ఉన్నాడు. ఈసారి కాంగ్రెస్ తరఫున పోటీచేస్తే కోట్ల నెగ్గుకు వచ్చేది ఏమీ ఉండదు. అందుకే తెలుగుదేశంతో పొత్తు విషయంలో కోట్ల ఆశలు పెట్టుకున్నట్టుగా ఉన్నాడు.

జేసీ బూతులు.. స్వీటా



ఇప్పుడు కేసీఆర్ బూతులు మాట్లాడాడు, అసభ్యంగా మాట్లాడాడు అంటూ చెవులు మూసుకుంటున్న టీడీపీ నేతలకు తమ పార్టీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి మాట్లాడే బూతులు మాత్రం రుచిగా ఉంటాయా? అనే ప్రశ్న ఎదురవుతోంది. జేసీ మాట తీరు ఎలా ఉంటోందో.. తెలుగుదేశం పార్టీలోకి చేరిన దగ్గర నుంచి జేసీ ఎంత నీఛంగా మాట్లాడుతున్నాడో అందరికీ తెలిసిందే. కల్లు దుకాణం వద్ద మాట్లాడే మాటల కన్నా.. తక్కువస్థాయి మాటలు వచ్చాయి జేసీ సోదరుల నుంచి. తమ సాటి ప్రజా ప్రతినిధుల గురించి, రాజకీయ ప్రత్యర్థులు గురించి మరీ థర్డ్ గ్రేడ్ మాటలు మాట్లాడుతున్నారు జేసీ సోదరులు. చంద్రబాబు నాయుడి సభల్లోనే జేసీ దివాకర్ రెడ్డి ఎంత దారుణంగా మాట్లాడాడో అందరికీ తెలిసిందే. ఆయన వెకిలిమాటలు మాట్లాడుతూ ఉంటే.. చంద్రబాబు నాయుడు అక్కడే కూర్చుని నవ్వుతూ వచ్చాడు. అంటే జేసీ బూతులు మాట్లాడితే, అసభ్యకరమైన మాటలు మాట్లాడితే చంద్రబాబుకు నవ్వొచ్చింది. అదే కేసీఆర్ మాట్లాడితే నొప్పించింది!

మోడీకేదీ రిటర్న్‌గిఫ్ట్



తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు ఒక్కరే కాదని.. ప్రధాని నరేంద్రమోడీ.. బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షాతో పాటు.. మహారాష్ట్రతో పాటు.. పలు బీజేపీ పాలిత రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు తెలంగాణలో పర్యటించటం.. కేసీఆర్ పాలనపై పంచ్ లు వేశారు. మరి.. వారందరూ ప్రచారం చేస్తే లేని నొప్పి బాబు విషయంలో కేసీఆర్ కు ఎందుకు వస్తుందన్న ప్రశ్నను తెలుగు తమ్ముళ్లు ఎందుకు సంధించటం లేదని అడుగుతున్నారు. రిటర్న్ గిఫ్ట్ బాబుకేనా? మోడీకి.. అమిత్ షాకు.. మిగిలిన ముఖ్యమంత్రులకు కేసీఆర్ ఎందుకు ఇవ్వరని నిలదీయరే? అని అడుగుతున్న వైనం చూస్తే.. కేసీఆర్కు సరైన బదులివ్వగలిగిన మొనగాడితనం గులాబీ బ్యాచ్కే ఉందన్న అభిప్రాయం కలుగక మానదు. బాబు ఎలా విమర్శించారో.. మోడీ కూడా అదే తీరులో పంచ్‌లు విసిరారనని.. అలాంటప్పుడు బాబుకు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చేటప్పుడు మోడీకి కూడా ఇవ్వాలి కదా? అన్న ప్రశ్నను సంధిస్తున్నారు.

ఫిలిప్పీన్స్‌లో భారీ వర్షాలు

68కి చేరిన మృతుల సంఖ్య

మనీలా : ఫిలిప్పీన్స్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతుండటంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయ మయ్యాయి. వరదల్లో చిక్కుకొని మృతి చెందిన వారి సంఖ్య సోమవారం నాటికి 68కి చేరుకుందని అధికారులు తెలిపారు. 12 మంది గాయపడ్డారు. వందలాది మంది గల్లంతయ్యారు. పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగపడ్డాయి. రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించింది. చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలమట్టమయ్యాయి. దీంతో, విద్యుత్ వ్యవస్థకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వరద ప్రవాహంలో వందలాది వాహనాలు కొట్టుకొనిపోయాయి. కాగా, ఫిలిప్పీన్స్‌లో ప్రతిఏడాది 20 తుఫానులు సంభవిస్తుంటాయి. భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటంతో ఇక్కడి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కొంచెం క్లారిటీ మిస్సయ్యింది

తెలంగాణా పంచ్‌కి .. తెలుగు కౌంటర్ అదరలే..



ప్రత్యేక ప్రతినిధి

అబ్బో. కేసీయార్ భలే తిట్టాడు చంద్రబాబును... ఎహె... సూపర్ బంపర్... అనేవాళ్లున్నారు. ఈ భాషతో, తెరపైకి ప్రబలంగా కనిపించడం వల్ల జరిగే లాభనష్టాల్ని , దీన్ని రేపొద్దున టీడీపీ క్యాంపు, రెండు పత్రిక చానెళ్లు ఎలా సెంటిమెంటును రగిలించగలవో కూడా చూద్దాం... కేసీయార్ భాష, సంస్కారం అనే చర్చన కాసేపు... అయితే... కేసీయార్ ప్రతిపాదించే ఫెడరల్ ఫ్రంటు అంతిమంగా ఇప్పుడున్న సమీకరణాల నేపс ఉపయోగకరం అనేది చాలామంది పరిశీలకుల భావన.. జగన్, కేసీయార్లతో మోడీకి ఉన్న సాన్నిహిళ రేపొద్దున రెండు తెలుగు రాష్ట్రాల్లో గనుక కేసీయార్ ప్లస్ జగనకు కలిపి కన్సిడరబుల్ నంబర్ వస్తే ప్లే : గురించిన చర్చ కూడా వదిలేద్దాం కాసేపు... అబ్బో. కేసీయార్ భలే తిట్టాడు చంద్రబాబును... ఎహె... సూపర్ బంపర్... అనేవాళ్లున్నారు.. ఈ భాషతో, కేసీయార్ ఏపీ తెరపైకి ప్రబలంగా కనిపించడం వల్ల జరిగే లాభనష్టాల్ని, దీన్ని రేపొద్దున టీడీపీ క్యాంపు. రెండు పత్రికలు, పన్నెండు చానెళ్లు ఎలా సెంటిమెంటును రగిలించగలవో కూడా చూద్దాం... కేసీయార్ భాష, సంస్కారం అనే చర్చనూ వదిలేద్దాం కాసేపు... అయితే.. కేసీయార్ ప్రతిపాదించే ఫెడరల్ ఫ్రంటు అంతిమంగా (ఇప్పుడున్న సమీకరణాల నేపథ్యంలో... మోడీకే ఉపయోగకరం అనేది చాలామంది పరిశీలకుల భావన. జగన్, కేసీయార్లతో మోడీకి ఉన్న సాన్నిహిత్యం కావచ్చు. రేపొద్దున రెండు తెలుగు రాష్ట్రాల్లో గనుక కేసీయార్ ప్లస్ జగనకు కలిపి కన్సిడరబుల్ నంబర్ వస్తే ప్లే చేయగలే చాన్సెస్ గురించిన చర్చ కూడా వదిలేద్దాం కాసేపు... "ఏయ్, కేసీయార్.. టీడీపీని ఎన్టీయార్ చేతుల్లో నుంచి లాక్కున్నావ్ అంటున్నావు కదా, మరి ఆ రోజు మాతోనే ఉన్నావు కదా, ఆ వైస్రాయ్ హెూటల్ ఎపిసోడ్డు సిద్ధాంతకర్తవు నువ్వే కదా.." అంటున్నాడు... అంటే పార్టీని అన్యాయంగా లాక్కున్నారని వస్తున్న విమర్శలు నిజమే కానీ, కేసీయార్ కూడా అందులో భాగస్వామే అని చెబుతున్నట్టుగా ఉంది తప్ప.. అది సరైన కౌంటర్ కాదు... అలాగే జన్మభూమిని భట్రాజులా పొగిడింది నువ్వే కదా అంటున్నాడు తను... అంటే జన్మభూమికి అంత సీన్ లేదు, భట్రాజులా కేసీయార్ కూడా పొగిడాడు చూశారా అని అన్యాపదేశంగా జన్మభూమి కార్యక్రమాన్ని పరోక్షంగా తనే కించపరుచుకుంటున్నాడా..? అంటే... చంద్రబాబును కెలికి మాటజారేలా చేయాలనుకున్న కేసీయార్ వ్యూహంలో చంద్రబాబు పడిపోయాడా..? పాపం... ఇన్నేళ్ల అనుభవం ఏమైంది మాస్టారూ..? ఒకటి మాత్రం నిజం... చంద్రబాబు అనుంగు పత్రికలు ఈనాడు, ఆంధ్రజ్యోతి... తోడగా అనుకుల చానెళ్లు "కేసీయార్ అనే భూతం మళ్లీ మన ఏపీ రాజకీయాల్లోకి ఎంటరై డ్రామాలు ఆడుతున్నాడు, బహుపరాక్" అని రచ్చ రచ్చ. గాయి గాయి. గత్తర చేయటానికి సిద్ధంగా ఉన్నాయి. అది వాస్తవం. కానీ అదేసమయంలో భయం... కేసీయార్ తొక్కితే ఏమైపోతామో అని జంకు... ఐనా "మన చంద్రబాబును కాదనుకోలేని దైన్యం.. ఆ సిట్యుయేషన్లోకి కేసీయార్ మొత్తం టీడీపీ క్యాంపును నెట్టేశాడు. దీంతో ఏమిసేతురా లింగా అన్నట్టుగా మారిపోయింది టీడీపీ క్యాంపు దుస్థితి... నిజంగానే ఈ "తిక్క భాష"ను వదిలేసి కేసీయార్ గనుక హుందాగా పదీపన్నెండు ప్రశ్నలు సంధించి ఉంటే చంద్రబాబు గొంతు పిసుక్కునేవాడు. ఉదాహరణకు... 1) హైకోర్టు విభజన నా పుణ్యమే అన్న వాడు తెల్లారే మాట ఎందుకు మార్చాడు..? తన మనిషి సీబీఐ కోర్టు నుంచి హైకోర్టుకు మారిన సంగతి తెలియడం వల్లనేనా..? అది జగన్ కు ఉపయోగకరం అని సందేహించడం వల్లనేనా..? 2) వేల కోట్లతో (వాటిల్లో స్కాముల కథ వదిలేద్దాం)... తాత్కాలిక సచివాలయం, తాత్కాలిక అసెంబ్లీ నిర్మించినట్టుగా మరి తాత్కాలిక హైకోర్టు ఎందుకు నిర్మించలేదు అనే ప్రశ్న కు బాబు క్యాంపులో జవాబు లేదు... మరి ఏమిటిప్పుడు..? ఏమీ లేదు. అది ఫలిస్తుందా, జనం నమ్ముతారా లేదా అనేది పక్కన పెట్టేస్తే... మళ్లీ ఏపీ రాజకీయాల్లో కేసీయార్ ను ఓ భూతంలాగా చూపించే ప్రక్రియకు టీడీపీ క్యాంపు, ఆ మీడియా తెరతీస్తుంది. ప్రస్తుతం ఏపీలో చంద్రబాబుకు బాగా వ్యతిరేకంగా ఉన్న రాజకీయ స్థితిలో ఎంతోకొంత మార్పు కోసం ప్రయత్నిస్తుంది... నిన్న టిదాకా కొప్పుల రాజుకు ఆఫీసుగా మారిన ఈనాడు, లగడపాటి ఆఫీసుగా మారిన ఆంధ్రజ్యోతికి మరోవైపు భయం... కేసీయార్ తొక్కితే ఎలా అనే జంకు.. ఈ సందిగ్ధ స్థితిలో ఉన్నాయి అవి. ఒకటి మాత్రం క్లియర్... చంద్రబాబు ఏం చెబుతున్నా, కేసీయార్ ఏం చెబుతున్నా... ఒకటి అర్థం చేసుకోవాలి... చంద్రబాబు కాంగ్రెస్ కూటమి వైపు ఉన్నాడు... (రేపొద్దున మళ్లీ మోడీ గనుక పీఎం అయితే తన దుర్గతి ఏమిటో తనకు తెలుసు .) కేసీయార్, జగన్ మాత్రం ఎన్డీయే కూటమి వైపు పరోక్షంగా వ్యవహరిస్తున్నారు. దీనికి కారణాలు ఇక్కడ అనవసరం... జాతీయ రాజకీయాల్ని మేం డీల్ చేస్తామంటే మేం డీల్ చేస్తాం అన్నట్టుగా టీడీపీ, టీఆర్ఎస్ చేస్తున్న రాజకీయాల్ని దేశమంతా ఇప్పుడు ఆసక్తిగా గమనిస్తున్నది. అదీ సంగతి... అన్నట్టు చంద్రబాబు గారూ... 30 రోజుల్లో ఇంగ్లీషు. 30 రోజుల్లో హిందీ అనే అంబడిపూడి బుక్స్ కొన్నారా లేదా..? కేసీయార్ వెక్కిరిస్తున్నాడు మరి..?!

మోసాల్లో బ్యాంకింగ్

నాలుగేండ్లలో నాలుగు రెట్లు..

మోడీ హయాంలో ఎక్కువైన ఎగవేతదారులు



న్యూఢిల్లీ: దేశ బ్యాంకింగ్ రంగంలో మోసాలు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. ఈ తరహా మోసాలను నియంత్రించేందుకు తాము పలు చర్యలు చేపడుతున్నట్టు కేంద్రంలోని మోడీ సర్కారు గొప్పలు చెబుతున్నప్పటికీ వాస్తవానికి క్షేత్ర స్థాయిలో ఇందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగేండ్లలో ఈ మోసాల విలువ ఏకంగా నాలుగు రెట్లు పెరగడమే ఇందుకు నిదర్శనం. భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్బీఐ) వెల్లడించిన నివేదిక ప్రకారం మార్చితో ముగిసిన గత ఆర్థిక సంవత్సరంలో (2017-18లో) బ్యాంకింగ్ రంగంలో రూ.41,167.7 కోట్ల విలువ చేసే మోసాలు చోటు చేసుకున్నాయి. అంతకు ముందు ఆర్థిక సంవత్సరపు రూ.23,933 కోట్ల మోసాలతో పోల్చితే.. ఒక్క ఏడాదిలోనే ఈ తరహా మోసాలు 72 శాతం పెరగడం విశేషం. ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ, ఆయన బంధువు మెహుల్ ఛోక్సీ తదితరులు కలిసి పంజాబ్ నేషన్ బ్యాంకుకు (పీఎన్‌బీ)రూ.13వేల కోట్లు మోసం చేసిన విషయం తెలిసిందే. 2017-18లో బ్యాంకింగ్‌లో ఇదే అతిపెద్ద మోసంగా నమోదయ్యింది. పీఎన్‌బీ కుంభకోణం వల్లే మోసాల విలువ భారీగా పెరిగిందని ఆర్బీఐ తన రిపోర్టులో విశ్లేషించింది.

పెరిగిన మోసాల కేసులు

2016-17 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకింగ్ రంగంలో 5,076 మోసం కేసులు చోటు చేసుకున్నాయి. 2017-18లో ఈ సంఖ్య 5,917కు పెరిగింది. కాగా అత్యధికంగా లక్ష రూపాయలకు మించి నమోదైన కేసుల్లో 93 శాతం కేసులు ప్రభుత్వ రంగ బ్యాంకుల్లోనే నమోదు కావడం గమనార్హం. క్రితం నాలుగు ఆర్థిక సంవత్సరాల్లో బ్యాంకింగ్‌లో మోసాలు నాలుగు రెట్లు పెరిగాయి. 2013-14లో రూ.10,170 కోట్ల విలువ చేసే మోసాలు చోటు చేసుకున్నాయి. 2017-18లో ఈ మోసాలు రూ.41వేల కోట్లకు చేరడం ఆందోళనకరం. 2017-18లో 2,059 సైబర్ మోసాల వల్ల బ్యాంకులు రూ.109.6 కోట్లు నష్టపోయాయి. ఇంతక్రితం ఏడాదిలో 1,372 కేసుల్లో రూ.42.3 కోట్లు పోగొట్టుకున్నాయి. మొత్తం మోసాల్లో రూ.50 కోట్ల పైబడినవి 80 శాతంగా ఉండటం గమనార్హం. మొత్తం మోసాల్లో 90 శాతం రుణాలుగా జారీ చేసినవి కావడం ఆందోళనకరమని ఆర్బీఐ రిపోర్టు తెలిపింది. క్రితం శుక్రవారం ఆర్బీఐ వెల్లడించిన 'ట్రెండ్స్ అండ్ ప్రోగ్రెసెస్ ఆఫ్ బ్యాంకింగ్ 2017-18' నివేదిక ప్రకారం 2018 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి బ్యాంకుల స్థూల నిరర్థక ఆస్తులు (జీఎన్‌పీఏ) 11.2 శాతానికి పెరిగి.. దాదాపు రూ.10.39 లక్షల కోట్లకు ఎగిశాయి. అంతకు ముందు ఏడాది బ్యాంకుల జీఎన్‌పీఏ 9.3 శాతంగా నమోదయ్యింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పెరిగిన జీఎన్‌పీఏల మొత్తంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల వాటా రూ.8.95 లక్షల కోట్లుగా ఉందని.. ఇది 14.6 శాతానికి సమానమని ఆర్బీఐ తన నివేదికలో తెలిపింది.

పన్నుపోటు తగ్గింది.. మోడీ న్యూ ఇయిర్ గిఫ్ట్




న్యూఢిల్లీ: కొత్త సంవత్సరం వస్తుందంటే అదో ఉత్సాహం ఊపేస్తుంటుంది. కాలచక్రంలో ఒక ఏడాది కలిసి పోయి కొత్త సంవత్సరం వస్తున్న వేళ.. కోటి ఆశలు.. అంతకు మించిన ఆకాంక్షలు మనసుల్ని ఊపేస్తుంటాయి. మరోవైపు.. కొత్త సంవత్సరం వేళ కొత్త తరహాలో బాదేసే ప్రభుత్వ నిర్ణయాలు ఏం ఉంటాయన్న గుబులు మనసును తొలుస్తూ ఉంటుంది. అయితే.. ఈ ఏడాది ఆరంభంలోనే అదిరే ఆఫర్ ను మోడీ సర్కారు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఎన్నికల ఏడాది కావటంతో అన్ని వర్గాల మనసుల్ని దోచుకునేందుకు మోడీ మాష్టారు భారీగా ప్లానింగ్ చేసినట్లుగా చెబుతున్నారు. ఇందులో శాంపిల్ ఈ రోజు నుంచి షురూ కానుంది. జీఎస్టీ పేరుతో బాదేస్తున్న మోడీ సర్కారు.. 23 వస్తు సేవల విషయంలో పన్నులు తగ్గిస్తూ ఈ మధ్యనే నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అలా తగ్గించిన పన్నుపోటు ఈ రోజు నుంచి అమల్లోకి రానుంది. మొన్నటివరకూ పన్ను కత్తితో పొడిచిన తీరుకు భిన్నంగా పన్ను లేని వస్తు సేవలతో పాటు.. 28 శాతం పన్ను శ్లాబుతో పోటేసిన స్థానే తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం సామాన్యుడి నుంచి సంపన్నుడి వరకూ అందరికి ఆనందాన్ని కలిగించేదిగా చెప్పాలి. మోడీ సర్కారు తీసుకున్న నిర్ణయంతో సినిమా టికెట్లు.. టీవీలు.. మానిటర్లు.. పవర్ బ్యాంకులు.. నిల్వ చేసిన కూరగాయలు చౌకగా లభించనున్నాయి. 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించిన డిజిటల్ కెమేరాలు.. వీడియో కెమెరాలు.. రికార్డర్లు.. వీడియో గేమ్ పరికరాలతో పాటు.. ట్రాన్స్ మిషన్ షాఫ్ట్.. రీయూజ్ టైర్ల లాంటి వాటి ధరలు తగ్గనున్నాయి. మొత్తంగా కొత్త సంవత్సరం వేళ కొంగొత్తగా బాదకుండా.. అందుకు భిన్నంగా రిలీఫ్ ఇవ్వటం అందరిని ఆనందించేలా చేస్తుందని చెప్పాలి. ఎన్నికల ఏడాది కావటంతో రానున్న రోజుల్లో ఇలాంటి నిర్ణయాలు మరిన్ని ఉండొచ్చంటున్నారు. అయితే.. ఇదంతా తొలి అర్థభాగంలోనేనని.. ఎన్నికలు ముగిసి.. ఫలితాలు వెల్లడై.. మోడీ మాష్టారే మళ్లీ ప్రధానిగా ఎన్నికైతే మాత్రం.. భారీ ఎత్తున సంస్కరణలు తెర మీదకు వస్తాయని.. అందులో భాగంగా బాదుడు కూడా అదే స్థాయిలో ఉంటుందన్న అంచనాల్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. రేపటి సంగతి ఎలా ఉన్నా.. ఇవాల్టికైతే ఆల్ హ్యాపీస్ అనేలా పన్నుపోటు తగ్గుతుందని చెప్పక తప్పదు.

సోషల్ మీడియా స్కాన్

- నిందితులను గుర్తించటానికి ఫొటో డీఎన్ఏ వాడండి: సీబీఐ

- కోట్లమంది వ్యక్తిగత గోప్యతకు భంగకరం: న్యాయ నిపుణులు

- ఈయూ దేశాల్లో ఫోటో డీఎన్ఏపై నిషేధం



న్యూఢిల్లీ:కేంద్ర దర్యాప్తు సంస్థలకు వ్యక్తిగత కంప్యూటర్లపై నిఘా వేసే అధికారాన్ని మోడీ సర్కారు కట్టబెట్టడంతో పౌరుల గోప్యత హక్కుపై, నిఘా వేసే అధికా రాలపై దేశంలో ప్రస్తుతం చర్చ వేడిగా జరుగుతున్నది. ఈ తరుణంలో సీబీఐ మరో బాంబు పేల్చింది. పలు నేరాల్లో అనుమానితుల్ని గుర్తించేందుకు ఫొటో డీఎన్ఏను వినియోగించాల్సిందిగా సోషల్ మీడియా సంస్థలను సీబీఐ కోరడం వివాదాస్పదంగా మారింది. దీని వాడకంపై పలు న్యాయపరమైన చిక్కులు న్నట్టు నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ ఐటీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ రూపొందించిన ఫోటో డీఎన్ఏ సాఫ్ట్‌వేర్ వాడకంపై అంతర్జాతీయంగానూ ఆంక్ష లున్నాయి. ఈ సాఫ్ట్‌వేర్‌ను తయారు చేసిన మైక్రోసాఫ్ట్ కూడా చిన్నారుల పట్ల అస భ్యంగా వ్యవహరించే నేరస్తుల విషయంలో మినహాయించి మిగతా అంశాల్లో దీనిని వినియో గించొద్దంటూ షరతు విధించింది. చిన్నారుల విషయంలో ఉచితంగానే విని యోగించుకునేందుకు మైక్రోసాఫ్ట్ అవ కాశం కల్పించింది. అసభ్యతతో కూడిన ఫోటోలను నెట్ నుంచి తొలగించడం, నేరాలకు పాల్పడినవారిని గుర్తించడం కోసం ఈ సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తారు. ప్రస్తుతం యూరోపియన్ దేశాల్లో ఫోటో డీఎన్ఏపై చర్చ జరుగుతోంది. ఫోటో డీఎన్ఏను వినియోగించకుండా ట్విట్టర్,మైక్రోసాఫ్ట్,యూట్యూబ్,ఫేస్‌బుక్‌లాంటి సోషల్ మీడియా కంపెనీలపై ఈయూ దేశాలు నిషేధం విధించాయి. చిన్నారులపై నేరాలకు పాల్పడేవారిని గుర్తించడం కోసం కోట్లాది ఫోటోలను స్కాన్ చేయడానికి ఆ దేశాల్లో అనుమతి లేదు. నేరాలతో సంబంధంలేనివారి ఫోటోలను స్కాన్ చేయడం వ్యకిగత గోప్యత హక్కుకు భంగం కలిగించడమేనని ఆ దేశాలు భావిస్తున్నాయి. ఉగ్రవాదుల విషయంలోనూ ఫోటో డీఎన్ఏను వినియోగించేందుకు ఆ దేశాల్లో అనుమతి లేదు. నేరస్మృతిలోని సెక్షన్ 91 ప్రకారం సోషల్ మీడియా సంస్థలకు సీబీఐ ఈ నెలలో ఓ నోటీస్ జారీ చేసింది. కొన్ని ఫోటోలను జత చేసి ఫోటో డీఎన్ఏ ద్వారా స్కానింగ్ చేయాలని కోరింది. తమ దర్యాప్తులో భాగంగా అనుమానితులను గుర్తించడం అత్యవసరమైనందున స్కానింగ్ చేయాలంటూ ఆ సంస్థలను కోరింది. ఈ ప్రక్రియ కోసం నేరాలతో సంబంధంలేనివారి ఫోటోలను కూడా స్కాన్ చేయాల్సి ఉంటుంది. ఇది పౌరుల ప్రాథమిక హక్కయిన ప్రయివసీని ఉల్లంఘించడమేనని న్యాయ నిపుణులు స్పష్టం చేశారు. ఈ ఏడాది ప్రారంభంలోనే ప్రయివసీని ప్రాథమిక హక్కుగా తేల్చి చెబుతూ సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. దీనిపై తమ ప్రశ్నలకు సమాధానాలు కావాలంటూ సీబీఐ అధికార ప్రతినిధిని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కోరగా నిరాకరించారు. చిన్నారుల పట్ల అసభ్యతకు సంబంధించిన కేసుల్లో మినహాయించి సాధారణ నేరాలకు ఈ సాంకేతికతను వినియోగించుకోవడమంటే ఉద్దేశించిన ప్రయోజనాన్ని దుర్వినియోగం చేయడమేనని ఇంటర్‌నెట్ ఫ్రీడం ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపార్‌గుప్తా స్పష్టం చేశారు.

పేటీఎంకి భారీ ఊరట

న్యూఢిల్లీ: 2019 కొత్త ఏడాది ఆరంభంలో పేమెంట్ సేవల సంస్థ పేటీఎం పేమెంట్స్ బ్యాంకుకు భారీ ఊరట లభించింది. గత ఏడాది నిలిచిపోయిన బిజినెస్‌ను పునఃప్రారంభించుకునేందుకు రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గ్రీన్‌సిగ?్నల్ ఇచ్చింది. ఈవాలెట్లను తెరుచుకునేందుకు, కొత్త కొస్టమర్ల నమోదుకు అనుతినిచ్చింది. దీంతో తన బ్యాంకింగ్ సేవలను మరింత మెరుగుపరచడానికి సంబంధిత వినియోగదారుల కేవైసీ ప్రాసెస్‌ను ప్రారంభించాలని యోచిస్తోంది. వన్9 కమ్యూనికేషన్స్, విజయ్శేఖర్ శర్మ సహ యాజమాన్యంలోని పేటీఎం బ్యాంకులో కెవైసీ నిబంధనలు ఉల్లంఘనల ఆరోపణలతో గత ఏడాది జూన్‌లో కొత్త కస్టమర్లను నమోదును ఆర్‌బీఐ నిలిపివేసింది. అలాగే బ్యాంక్ సీఈవో రేణు సత్తిని తొలగించి, కొత్త సీఈవో, ఎండీగా సతీష్ గుప్తాను నియమించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో దాదాపు 32 సంవత్సరాల అనుభవం కలిగిన సతీష్ గుప్తా ఒక అనుభవజ్ఞుడైన బ్యాంకరు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో చీఫ్ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పనిచేసిన అనుభవం కూడా ఉంది.

అంతర్జాతీయం

గ్యాస్ పేలుడులో నలుగురు దుర్మరణం



మాస్కో: రష్యాలోని ఒక నివాసిత భవనంలో కొత్త సంవత్సరం సంబరాల్లో మునిగి తేలుతున్న సమయంలో జరిగిన గ్యాస్ పేలుడు నలుగురి ప్రాణాలను హరించింది. ఈ సంఘటనలో దాదాపు 70 మంది ఆచూకీ లభ్యం కాలేదు. పారిశ్రామిక పట్టణమైన మాగ్నిటోగోర్స్క్‌కు 1700 కిలోమీటర్ల దూరంలోని యూరల్ కొండ ప్రాంతంలో గల తూర్పు మాస్కోలో స్థానిక కాలమానం ప్రకారం ఉదయం దాదాపు 6 గంటల సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. గ్యాస్ పేలుడుతో భవనంలోని చాలా భాగం కుప్పకూలింది. ఈ సంఘటనలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించగా తీవ్రంగా గాయపడిన ఇద్దరు చిన్నారులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. దాదాపు 70 మంది వరకు ఆచూకీ లభించలేదు. ఏడుగురు చిన్నారులు సహా 16 మందిని సంఘటన స్థలం నుంచి ఖాళీ చేయించారు. జాతీయ టెలివిజన్ కథనం ప్రకారం..దాదాపు 50 మంది వరకు శిథిలాల కింద చిక్కుకుపోయినట్టు తెలుస్తోంది. అయితే, ఎంతమంది అదృశ్యమైనదీ అధికారికరంగా వెల్లడికాలేదు. సంఘటన జరిగిన ప్రాంతంలో మైనస్ 18 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతలు ఉండడంతో సహాయక చర్యలు చేపట్టడంలో కాస్త జాప్యం జరుగుతోందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

లావా ఎగజిమ్ముతున్న అగుంగ్



లావాను ఎగజిమ్ముతున్న బాలీ ద్వీపంలోని అగుంగ్ అగ్ని పర్వతం. ఇండోనేషియాలోని ప్రధాన పర్యాటక కేంద్రం కుటాకు సుమారు 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ అగ్నిపర్వతం భారీ పేలుళ్లతో, లావాను వెదజల్లడంతో పర్యాటకులు భయాందోళనకు గురవుతున్నారు.

బలగాల ఉపసంహరణపై తర్జనభర్జన



వాషింగ్టన్ : సిరియా నుంచి అమెరికా బలగాల ఉపసంహరణపై తర్జనభర్జన పడుతున్నామని రిపబ్లికన్ పార్టీ సెనెటర్ గ్రాహమ్ లిండ్సే తెలిపారు. సిరియా నుంచి అమెరికా భద్రతా బలగాలను వెనక్కి పిలిపించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతవారం ఆదేశించిన సంగతి తెలిసిందే. కాగా, ట్రంప్ నిర్ణయం పట్ల తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ట్రంప్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అమెరికా రక్షణ మంత్రి జిమ్ మాట్టిస్ సహా పలువురు మంత్రులు క్యాబినెట్ నుంచి వైదొలిగారు. సిరియా నుంచి అమెరి కా బలగాలు వెనక్కి వచ్చినట్టయితే ఐఎస్ సహా పలు ఉగ్రసంస్థలు పుంజుకునే ప్రమాదముందని గ్రాహమ్ లిండ్స్ అభిప్రాయపడ్డారు.

రష్యాలో మాగ్నిటోగోర్క్



మాస్కో : రష్యాలో మాగ్నిటోగోర్క్ నగరంలోని 10 అంతస్థుల భవనం కూలిపోయింది. ఈ ఘటనలో నలుగురు మృతిచెందారు. వందలాది మంది భవన శిథిలాల కింద చిక్కుకున్నారు. ఈనేపథ్యంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అత్యవసర సమావేశం నిర్వహించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. కాగా, మాగ్నిటోగోర్క్ నగరం రాజధాని మాస్కో నుంచి 1400 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది.



ఆకలిగొన్న అన్నార్తుల దరికి

నడిచొచ్చే అన్నం ముద్ద











అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నారు... ఎందుకంటే అన్ని జీవరాశులకు ప్రాణం పోసేది బ్రహ్మ అయితే వారిలో జీవం నిలిపేది అన్నం.. ఆకలిగొన్న వేళ అష్టైశ్వర్యాలు అక్కరలేదు. పట్టెడు అన్నం వుంటే చాలు. కడుపునిండా ఆకలి వున్నా చేతిలో చిన్న అన్నం ముద్ద కూడా లేని అభాగ్యులు ఎందరో.. ఆకలి విలువ తెలిసిన మానవతావాది అన్నంలో దవళ వర్ణంగా మారిన అలుపెరగని అన్నదాత శ్రీ ఖాదర్‌షా ఖాదర్ హౌల్యా ప్రియ శిష్యుడు, సమర్ధసద్గురువు, అలుపెరగని అన్నదాత అతావుల్లా షరీఫ్‌షా తాజ్ ఖాదరీబాబా ఆశిస్సులతో వారి ప్రియతనయుడు, వెలుగు వృద్ధాశ్రమ నిర్వాహకులు డాక్టర్ ఖలీలుల్లా షరీఫ్(ఖలీల్‌బాబా) అన్నార్తులు దగ్గరకే అన్నాన్ని తీసుకువెళ్ళి వారి కడుపులను నింపుతున్నారు. మానవసేవే మాదవసేవ అన్న అర్యోక్తిని అక్షర సత్యం చేస్తున్నారు. అన్నానికి కులం లేదు, ఆకలికి మతం లేదు, అని నిరూపిస్తున్నారు. విజయనగరం బాబా మెట్టకి చెందిన ఖలీల్ బాబా.





ఇటీవల విజయనగరంలో కాట వీధిలో అగ్ని ప్రమాదం సంభవించి నాలుగు ఇల్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. సర్వం కోల్పోయి అనాధల్లా మారిన వారికి ఖలీల్ బాబా ఆపన్న హస్తం అందజేశారు. తక్షణ సాయంగా ఆ నాలుగు కుటుంబాల వారికి 5 బస్తాల బియ్యం అందజేశారు. చీరలు, రగ్గులు ఇచ్చారు. రెండు పూటలా వారందరికీ భోజన సదుపాయం ఏర్పాటు చేశారు.



విజయనగరం పట్టణంలో అనాధలకేం లోటులేదు. నా అన్నవారు లేనివారు కొందరైతే, అయినవారికి దూరమైన వారు ఇంకొందరు. ఏ తల్లి బిడ్డలో.. ఏ బిడ్డకు తల్లులో.. ఏ ఊరో ఏ వాడో వారికే తెలియని అనాధలు, అభాగ్యులు, ఆ ఈశ్వర బిడ్డలు వీరంతా .. ఎక్కడ తింటారో, ఏమి తింటారో, అసలు తింటారో, తినరో తెలియని జీవచ్ఛవాలు. వీరు ఎక్కడున్నదీ వెతికి పట్టుకుని రాత్రిపూట వారి కడుపు నింపడం పనిగా పెట్టుకున్నారు ఖలీల్ బాబా బృందం. నగరంలో ఎన్‌సీఎస్ థియేటర్, రైల్వే స్టేషన్, సీఎంఆర్ బస్ స్టేషన్, మూడు లాంతర్లు తదితర ప్రాంతాల్లో ఈ అభాగ్యులకు అన్నదాన సేవ గత 16 రోజులుగా నిర్విఘ్నంగా కొనసాగుతుంది. అన్నదానం అని చెప్పి ఏదో మొక్కుబడిగా చారు నీళ్ళతో సరిపెట్టేయకుండా మంచి బియ్యం, కూరగాయలు, పప్పుతో పాటు ఒక్కోసారి చికెన్, మటన్ కూడా పెట్టడం ఖలీల్ బాబా గొప్పతనం.







అప్పన్న సన్నిధిలో అతిరథ మహారథులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా సింహాచలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించు కోడానికి భక్తులు తండోపతండాలుగా సింహాచలం చేరు కున్నారు. మంగళవారం వేకువ జామునుండే సామాన్య భక్తులతో పాటు సినీ, రాజకీయ, వ్యాపార రంగా నికి చెందిన పలువురు ప్రముఖులు అప్పన్న స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. నేడు స్వామి వారిని దర్శించిన వారిలో సినీ సంగీత దర్శకుడు ఎస్.ఎస్. తమన్, సినీ హీరో రాజేంద్రప్రసాద్, ఎస్.టి.ఎస్‌సి సెల్ మేజిస్ట్రేట్ ఓ. నాగేశ్వరరావు దంపతులు, అనకాపల్లి ఎంపీ. ముత్తంశెట్టి శ్రీనివాసరావు తదితరులు వున్నారు.









Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660909, 93485 50909**